తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 | పేజీలు-18

# మహిళా దినోత్సవ వేడుకలు



చేర్యాల ప్రజాజ్యోతి :

జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మొట్టమొదటి మహిళా గవర్నర్ సరోజినీ నాయుడు చిత్ర పటానికి చేర్యాల పట్టణం లోని మహిళలు భారతీయ జిల్లా మహిళామోర్చా అధ్యక్షురాలు ఉమా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# నాయకుడా నువ్వు ఎక్కడ!

## కష్టకాలంలో ప్రజాసేవకు ముందుకురాని నాయకులు...?

## సామాన్యుని గుండెను తాకే ప్రశ్న?



రామారెడ్డి ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)

సమాజంలో ఎదురయ్యే విపత్తులు, అత్యవసర పరిస్థితులు సమాన్య ప్రజలకు మాత్రమే కాదు, అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత కలిగి ఉంటాయి. సినిమారంగం, ఉద్యోగ వర్గాల నుంచి విరాళాలు వచ్చినప్పుడు, రాజకీయ నాయకుల నుండి కూడా ఆ విధమైన స్పందన ఆశించడంలో తప్పు లేదు. సినిమాహీరోలు, ప్రభుత్వ ఉద్యోగులు తమ సంపాదనలో ఒక భాగాన్ని విరాళంగా ఇస్తే, ప్రజల కోసం పనిచేస్తున్న నాయకులు తమ జీతాన్ని విరాళంగా ఇవ్వడం సమంజసం. అయితే, ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న ఒక నిస్సహాయత ఉంది ఎన్నో హామీలు ఇచ్చి ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులు, ఇలాంటి సంక్షోభ సమయంలో ఎందుకు నిష్క్రియంగా ఉంటున్నారు? తమ పదవులు, హెూదాలు, సౌకర్యాలు మాత్రమే కాకుండా, ప్రజలకు సేవ చేయడం కూడా వారి బాధ్యత కాదా? ఇలాంటి ప్రశ్నలు సామాన్య ప్రజల మనసుల్లో కలుగుతాయి. ప్రజలు ఎంచుకున్న నాయకులు నిజంగా ప్రజల కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారా లేదా? హంగులు, ఆర్భాటాలకే పరిమితమవుతారా? వారి నిజమైన లక్ష్యం ప్రజల కష్టాలను తీర్చడమా లేక కేవలం రాజకీయ లాభాల కోసం మాత్రమే పనిచేస్తారా? ఇవన్నీ సామాన్యుడి ఆలోచనలుగా ఉండటం సహజం. ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, వారికి ఆదర్శంగా ఉండాల్సిన నాయకులు, ఈ సమయంలో మానవతను ప్రదర్శిస్తూ ముందుకు రావాలి. ఇలాంటి సందర్భాల్లో నాయకుల నిస్వార్థ సేవ ప్రజలకు విశ్వాసాన్ని కలిగిస్తుంది, వారిని స్ఫూర్తిగా అనిపిస్తుంది. రాజకీయ నాయకులు తమ బాధ్యతను మరచిపోవద్దు, కష్టకాలంలో ప్రజలకు తోడుగా నిలవాలి. వరదలు ప్రజల జీవితాలను పూర్తిగా అతలాకుతలం చేశాయి. చాలా ప్రాంతాల్లో వందలాది కుటుంబాలు తమ నివాసాలను కోల్పోయి నిరాశ్రయులయ్యారు. వారు ఆపద సమయంలో కనీస అవసరాలను కూడా పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తినేందుకు తిండి, తాగేందుకు నీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు కూడా అందడం లేదు. ప్రభుత్వాలు, సహాయక సంస్థలు సహాయ చర్యల కోసం కృషి చేస్తున్నా, ప్రతి ఒక్కరికీ అవసరమైన సాయం అందడం ఆలస్యం అవుతోంది. దీనితో పాటు, ప్రజలు అనారోగ్య సమస్యలతో కూడిన అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తగిన సాయం అందక, చాలా మంది తమ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, బాధితులు సత్వర సహాయం కోసం నిరీక్షిస్తున్నారు. తక్షణమే తిండీ, నీరు, మెడికల్ సహాయం వంటి ప్రాథమిక అవసరాలు అందించడానికి కృషి చేయాలి. సహాయక చర్యలను మరింత వేగవంతం చేయడంతో పాటు, బాధితుల పునరావాసంపై దృష్టి సారించడం అత్యవసరం.

# రేషన్ డీలర్‌ల నయా దందా..?

రేషన్ బియ్యం ఎక్క అమ్మకండి మావద్దె అమ్మాలి.?

లైవ్ సీసీ కెమెరాతో కొత్త మార్పు తీసుకురావాలి..!

పోషకాల రేషన్ పక్కా పరేషాన్

పక్కదారి పడుతున్న రేషన్,తో పాటు షుగర్ ..?

ఇంటి దొంగనైనా ఈశ్వరుడు పట్టలేడు నానుడి..?

ఆ మండలంలో జరుగుతున్న తతంగం

చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సివిల్ సప్లై



కామారెడ్డి ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)

బడుగు బలహీనవర్గాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పేద ప్రజలకు ఉచిత బియ్యాన్ని అందించాలని సదుద్దేశంతో బలహీన వర్గాల కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. రీసైక్లింగ్‌తో కొందరు మిల్లర్లు కోట్లలో వ్యాపారం సాగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. జిల్లాలో కాసులు కురిపిస్తున్న దందాను చూసి కొత్తగా రేషన్ డీలర్ లు పుట్టుకొస్తున్నారు. జిల్లాలో కాసులు కురిపిస్తున్న దందాను చూసి కొత్తగా రేషన్ - మిగతా2లో

# నేడు ప్రేమికుల దినోత్సవం..!



రామారెడ్డి ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి)

యావత్ భారతదేశం మొత్తంలో ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 14 అనగానే ప్రేమికుల దినోత్సవం అని ఎంతో సంబరాలు జరుపుకునే ప్రేమ జంటలకు వినూత్నంగా వారి సాంప్రదాయబద్ధంగా జరుపుకునే దినోత్సవాన్ని పురస్కరించుకొని

**టెడ్డీ డే...!**

టెడ్డీబేర్‌నిబ్‌ఇష్టపడని వారెవరుంటారు. ఎవరైనా సరే టెడ్డీ బేర్‌ని చూడగానే మనసు పులకించిపోతుంది. అందుకే తనిని ఎంతో ప్రేమించే వారికి టెడ్డీ బేర్‌ని గిఫ్ట్‌గా ఇస్తారు. ఈ గిఫ్ట్ చాలాకాలం వరకూ గుర్తుండిపోతుంది. ఆ మధురక్షణాల్ని జ్ఞప్తికి తెస్తుంది.

**ప్రామిస్ డే...!**

ప్రేమికులు తమ ప్రేమను నిలుపుకునేందుకు.. జీవితాంతం ఆ ప్రేమని కాపాడుకునేందుకు - మిగతా2లో

## నేడు ప్రేమికుల దినోత్సవం..!

-మొదటిపేజీ తరువాయి

ఒకరికొకరు వాగ్దానం చేసుకుంటారు. ఆ వాగ్దానానికి కట్టుబడి ఉండేందుకు ఇరువురూ జీవితాంతం శ్రద్ధ వహించాలి. ఎంతో బాధ్యతతో మెలగాలి. జీవిత ప్రయాణంలో ఎన్ని ఒడిదుడుకులొచ్చినా.. ఇద్దరు ఎదుర్కొని ముందుకు సాగాలనే లక్ష్యంతోనే వాగ్దానం చేసుకుంటారు. బహుమతులు కొన్నిరోజులకి మాయమైపోవచ్చు. కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం అంటే మామూలు విషయం కాదు. అందుకే ఈ డేకి ఎంతో స్పెషల్.

**హగ్ డే...!**

భావాలను మాటలతో చెప్పలేనప్పుడు స్పర్శతో వాటిని వ్యక్తపరచవచ్చు. చాలా సందర్భాలలో భావాలను వ్యక్తపరచడానికి మాటలు రావు. అది బాధైనా, సంతోషమైనా ఏదైనా సరే. ఆ సమయంలో హగ్ చేసుకుంటే.. వారికి ఇట్టే తెలిసిపోతుంది. బాధలో ఉన్నప్పుడు హగ్ చేసుకుంటే.. ఎదుటివారు ఓదార్పునిస్తారు. సంతోషంలో అయితే ఆ హ్యాపీనెస్‌ని వాళ్లు షేర్ చేసుకుంటారు. కౌగిలించుకోవడం వల్ల ఆక్సిటోసిన్ విడుదల అవుతుంది. ఇది ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఆందోళనను, నిరాశను తగ్గిస్తుంది. ఒకరి ప్రేమ మరొకరికి వారి భావోద్వేగాలను అర్థం చేసుకునేందుకు ఇదొక చక్కటి మార్గం.

**కిస్ డే..!**

ముద్దు ప్రేమికుల మధ్య సాన్నిహిత్యాన్ని పెంచుతుంది. ప్రేమికులు తాము ప్రేమలో ఉన్నామని బయటకు చెప్పడానికే.. నలుగురికి తెలియజేయడానికే కిస్ చేసుకుంటారు. కిస్ ప్రేమ యొక్క నిబద్ధతను తెలియజేస్తుంది.

చివరగా ఫిబ్రవరి 14 వాలంటైన్స్ డే జరుపుకుంటారు. వారం రోజుల్లో ఒక్కో రోజుకి ఒక్కో స్పెషల్. ఈ వారం రోజుల మధురానుభూతుల సమ్మేళనమే వాలంటైన్స్ డే.

## ఖజానా ఖాళీ..

## తలలు పట్టుకుంటున్న సీఎం,డిప్యూటీ సీఎం

**హైదరాబాద్ :** కేసీఆర్ ఖజానా ఖాళీ చేశారు. ఇప్పుడు నిధులు సర్దుబాటు చేయలేక సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తలలు పట్టుకుంటున్నారని' తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాష్ట్ర రాజకీయాలపై ఆయన మీడియాతో మాట్లాడారు. బండి సంజయ్ ,కిషన్ రెడ్డి కోతల రాయుళ్లు.ఐటీఐఆర్ తీసుకొచ్చి బీజేపీ నేతలు మాట్లాడాలి. నేనేంటో,నా పనితనం ఏంటో రాష్ట్ర నేతలకు, ఎంపీ రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలకు తెలుసు. నా అవసరం అనుకుంటే జగ్గారెడ్డికి పదవి ఇస్తారు. జగ్గారెడ్డి పదవి ఉన్నా ..లేకున్నా పార్టీ కోసం పనిచేస్తూనే ఉంటాడు. బీజేపీ నేతలు సీఎం రేవంత్‌ను రెచ్చగొట్టి తిట్టించుకుంటారు. ఎన్నికలకు చాలా సమయం ఉంది.. పింక్ బుక్ అంటూ రెచ్చగొట్టకు కవిత. కేసీఆర్ ఖజానా ఖాళీ చేశారు. నిధులు సర్దుబాటు చేయలేక మా సీఎం, డిప్యూటీ సీఎం తలలు పట్టుకుంటుంన్నారు. వరంగల్‌కు రావాలంటే రాహుల్ గాంధీ భయపడతారా?..రాహుల్ గాంధీ ఒంట్లోనే భయం లేదు.. కన్యాకుమారి టూ కాశ్మీర్ పాదయాత్ర చేశారు. కేసీఆర్ కనీసం పది కిలోమీటర్లు పాదయాత్ర చేయగలరా? ఐటీఐఆర్ కోసం అవసరం అయితే కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ను కలుస్తా. ఐటీఐఆర్ ద్వారా వేల ఉద్యోగాలు తెలంగాణ నిరుద్యోగులకు వస్తాయి' అని అన్నారు.

## కాంగ్రెస్ పాలనపై

## గ్రామస్థాయి నుండి వ్యతిరేకత'

**హనుమకొండ జిల్లా:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత వస్తుందన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనచారి. ఎన్నికల ముందు అధికారం కోసం 420 హామీలు ఇచ్చి, ఇప్పటివరకూ ఏ ఒక్క హానమీ నెరవేర్చలేనది మధుసూదనచారి ఆరోపించారు.

## రేషన్ డీలర్ ల నయా దందా..?

-మొదటిపేజీ తరువాయి



డీలర్లు ఆశకు హద్దులు లేవు అన్నట్టు మాకేం తక్కువ అనే రీతిలో అవతారం ఎత్తారు. కొత్తగా ఈమధ్య కొత్త తరహాలో పుట్టుకొస్తున్నరు . కొవిడ్ సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా బియ్యాన్ని అందించిన సమయంలో నుండి బియ్యం రీసైక్లింగ్ జోరుగా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఉచిత బియ్యాన్ని కొనసాగిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా బియ్యం కలిపి ఈ నెల వరకు ప్రతీ లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున ఉచిత బియ్యం అందిస్తోంది.

**దొడ్డు రకం బియ్యంతో వచ్చిన తంటా...?**

దొడ్డు రకం బియ్యం కావడంతో వాటిని అమ్మడానికి కొందరు లబ్ధిదారులు కూడా మొగ్గు చూపుతున్నారు.రేషన్ బియ్యం గ్రామాలు, పట్టణాల్లో కొనుగోలు చేయడానికి దళారులు పుట్టుకొచ్చారు.10 రూపాయలకు కొనుగోలు చేసి సుమారు 14 నుండి 16 రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నారు. వాటిని టూ వీలర్ పైన గాని ఫోర్ వీలర్ పైన గాని కొనుగోలు చేసిన బియ్యాన్ని అలస్యంగా తరలిస్తారు.



**ఇదే అదునుగా రేషన్ డీలర్ల కోస మెరుపు..?**

రేషన్ బియ్యం అమ్మడంలో ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ డీలర్లు మాత్రం ఎలక్ట్రానిక్ బయోమెట్రిక్ విధానం అనుసరించి లబ్ధిదారుడు వేలిముద్రలతో సర్వర్ ను అనుసంధానం చేస్తారు. తర్వాతి ఎదురుగా ఉండే బ్లూటూత్ సంబంధిత తూకం కొలిచే పరికరానికి అనుసంధానం చేస్తారు. అక్కడే కోస మెరుపు మొదలవుతుంది. లబ్ధిదారులకు సివిల్ సప్లై చేసే తట్టు గోనె సంచి ద్వారా బరువును జోకి బియ్యాన్ని పంపిణీ ఇలా ఒక్కొక్క ట్రాన్సాక్షన్ కి సుమారు 250 నుండి 350 గ్రాముల బియ్యం వరకు మిగులు బాటు జరుగుతుంది. బ్లూటూత్ ఎలక్ట్రానిక్ పరికరం సరిగ్గానే వెయిట్ చేస్తుంది. కానీ ఇలా మిగిలిన బియ్యాన్ని, వీటికి తోడు లబ్ధిదారుల నుండి సేకరించిన బియ్యం తో దగ్గరలో ఉండే, సమీపంలో ఉండే రైస్ మిల్లర్లకు గాని, అక్రమ పిడిఎస్ రీసైకిల్ డీలర్లకు అమ్మడంలో కొత్త మెరుపు. మరోవైపు రేషన్ డీలర్లకే బియ్యాన్ని అందిస్తూ లబ్ధిదారులు నేరుగా డబ్బులు తీసుకుంటున్నారు. జిల్లాలో సేకరించిన పేదల బియ్యం, రైస్‌మిల్లర్లతో ఏర్పరచుకున్న ఒప్పందాల మేరకు మిల్లులకు తరలిస్తుండగా మరికొందరు జిల్లా కేంద్రంలోని బ్రోకర్లకు రహస్యంగా తరలిస్తారు. వాటిని బ్రోకర్లు పౌల్ట్రీ పరిశ్రమలకు ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. రేషన్ లబ్ధిదారుల నుంచి రూ.10 నుంచి రూ.12 వరకు కొనుగోలు చేసి వాటిని రీసైక్లింగ్ తో అమ్మి దండిగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇంతవరకు బాగానే ఉంది.

**రీసైక్లింగ్ పేరుతో మిల్లర్ ల చేతి వాటం..?**

మిల్లర్లకు ప్రభుత్వం కిలో రూ 24 నుండి 28 రూపాయల వరకు చెల్లిస్తోంది. దీంతో మిల్లర్లు ఎక్కువగా రీసైక్లింగ్ వైపు మొగ్గ చూపుతున్నారు. జిల్లాలోని కొందరు మిల్లర్లు దళారులను ప్రోత్సహిస్తున్నా రనే విమర్శలు ఉన్నాయి. టాస్క్‌ఫోర్స్ అధికారులు తరచూ బియ్యం పట్టుకుంటున్నా దందా మాత్రం ఆగడం లేదు. పౌర సరఫరాల అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి ? ప్రతీ సంవత్సరం వేల క్వింటాళ్లలో అక్రమ దందా గుట్టు చప్పుడు కాకుండా చాప కింద నీరులా సాగుతోంది.!

**ఆగని అక్రమాలు పట్టుకునే నాథుడే కరువు..?**

జిల్లాలో సుమారు గా 380 రేషన్ దుకాణాలు, 1,80,115 రేషన్ కార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 4,99,914 మంది లబ్ధిదారులు ఉన్నారు. అంత్యోదయ కార్డులు 14500 ఉండగా 34,673 మంది లబ్ధిదారులు, ఆహార భద్రత కార్డులు ,1,60,400 ఉండగా 4,65,020 మంది, అన్నపూర్ణ కార్డులు 225 ఉండగా 230 మంది లబ్ధిదారులు ఉన్నారు.అని సమాచారం? వీరికి ప్రతినెల సుమారు 2,80,99,850 కిలోల బియ్యం అవసరంగా అని అలాట్
చేస్తున్నారు. కొందరు లబ్ధిదారులు రేషన్ షాప్ లలో తీసుకుంటున్నారు. మరి కొంతమంది ఫింగర్ ప్రింట్ కె పరిమితం కాగా షాప్ లోని డీలర్ లకు అమ్మేస్తున్నారు. ఇందులో బియ్యం ఎక్కువ శాతం పక్కదారి అనగా నెలసరి సమీపించడంతో స్టాక్ ను దళారులకు పక్కదారి పట్టించడంలో వారు కూడా మెలకువలు నేర్చుకున్నారు అని అనుమానాలు కలుగుతున్నాయి. ఇప్పటికే వీరిపై చాలా విమర్శలు ఉన్నాయి. జిల్లాలో నిత్యం బియ్యం పట్టుకుంటున్నా దందా మాత్రం ఆగడం లేదు. ఎందుకంటే ఇంటిదొంగ ఈశ్వరుడే కట్టగలరా...? అన్నట్టుగా పట్టుకోలేని పరిస్థితి రేషన్ షాప్ లోని బియ్యం, జేబులో డబ్బులు ఇలా జరుగుతున్నా ఈ తథాంగాన్ని పట్టుకున్న దాఖలాలు కనుమరుగు.ఈ నెలలోనే జిల్లా వ్యాప్తంగా టాస్కోర్స్ సిబ్బంది. జిల్లా పౌరసరఫరాల సిద్ధం కొన్ని ప్రయత్నాలు చేసి కొందరిపై కేసు నమోదు చేసిన దాఖలాలు ఉన్నప్పటికీ అక్రమ పిడిఎస్ పై ఆగాని తతంగం. ఆయా మండలాల వారీగా రేషన్ కోట డీలర్లు మాత్రమే ఈఘాతుకానికిపాల్పడుతున్నట్టు సమాచారం.

**పోషకాల రేషన్ పక్క పరేషాన్..?**

రేషన్ బియ్యాన్ని ఎక్కువ మంది లబ్ధిదారులు పిండి వంటల క్ ఉపయోగించు
కోవడం, దళారులకు అమ్ముకోవడం సాధారణంగా మారింది. ఈ పరిస్థితుల్లో పౌరసరఫరాల శాఖ ప్రత్యేకంగా ఫోర్టిఫైడ్ రైస్ సరఫరాకు శ్రీకారం చుట్టింది. దీనికి తోడుగా గత నెల నుంచి ఆరు కిలోల చొప్పున బియ్యాన్ని అందించనుంది. జిల్లాల్లో బలవర్ధకమైన పోషకాల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ నెలలో సరఫరాలో పోషకాల బియ్యానే అందిస్తున్నారు. పేద ప్రజల్లో పోషకాహార లోపం తలెత్తకుండా బియ్యం ఉపయోగపడుతుంటాయి క్వింటాల్ సాధారణ బియ్యంలో ఒక కిలో పోషకాల తో పాటు ఫర్టి ఫైడ్ రైసును కలుపుతారు. ఐరన్, విటమిన్ బీ 12, బీ1, బీ6, జింక్, పొలిక్
యాసిడ్‌తోపాటు గోధుమలు, మినుములు, పెసర, ఆవాలు, రాగులు, సజ్జలతో కూడిన పొడిని ఇందులో ఉపయోగించనున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రయోగాత్మకంగా రేషన్ బియ్యంలో కూడా మార్పులు తీసుకువస్తున్నా లబ్ధిదారులు మాత్రం వీటిని దళారులకు అమ్ముతున్నారు.

**లైవ్ సీసీ కెమెరాలతో కొత్త మార్పు తీసుకురావాలి.?**

ప్రస్తుతం ఈ దందాపై ప్రభుత్వనిగా తప్పనిసరి. సీసీ ఫుటేజీ ఆధారంగా రేషన్ షాప్ లలో జరుగుతున్నతంగం నీటి సమయానికి షాప్ తెరుస్తున్నారు. షాప్ లో ఎవరెవరు ఉంటున్నారు.షాప్ ఏ సమయంలో మూసి వేస్తున్నారు. బియ్యం వచ్చే సమయం లబ్ధిదారులకు పంపిణీ చేసే ప్రక్రియ అంతా సజావుగా సిసి ఫుటేజ్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక అందే అవకాశం లేకపోలేదు. ఇకనైనా పౌరసరపార శాఖ స్పందించి ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మేధావి వర్గం భావిస్తోంది.

# పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి రమేష్**

**సంగారెడ్డి , జనవరి 13 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు పాల్పడితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి. రమేష్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర ఆదేశాల మేరకు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి బి రమేష్ గురువారం జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అవగాహన కల్పించారు. పి ఓ ఎస్ హెచ్ చట్టం 2013 పని ప్రదేశాలలో స్త్రీలపై లైంగిక వేధింపులు జరపరాదని, జరిపిన వారు కఠినంగా శిక్షించబడతారని తెలిపారు. మహిళా ఉద్యోగులు కార్మికులు ఎక్కడైనా లైంగిక వేధింపులకు గురైతే ఫిర్యాదు ఇవ్వవచ్చని తెలిపారు. ఈ




కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీధర్ రావు, అటవీ శాఖ ఉద్యోగులు, ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ కలిసిన చింతల్, కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య నూతన కార్యవర్గ సభ్యులు.

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతనంగా ఏర్పడిన చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంఘం అభివృద్ధికై తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, సంఘంలోని ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉంటూ ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సలహా దారులు ఎడుకుల కృష్ణమూర్తి గుప్త, అధ్యక్షులు గోపన్న మురళీకృష్ణ గుప్త, అధ్యక్షులు జూలూరి విజయ గుప్త, మన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజ్ గుప్త, కోశాధికారి కృష్ణ కుమార్ గుప్త, వైస్ ప్రెసిడెంట్



జూలూరి వీరేందర్ గుప్త, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముడికి సిద్ది రాములు గుప్త, కార్యవర్గ సభ్యులు ఎర్రం రమేష్ గుప్త, ఎర్రం రాజయ్య గుప్త, సత్యప్రసాద్ గుప్తా, భద్రయ్య గుప్త, శ్యామల రాజు గుప్త, శ్రీరాములు రమేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి మున్సిపాలిటీలో అధికారులు మరీనా ఆగని అక్రమ నిర్మాణాలు.

**ప్రజా జ్యోతి దినపత్రిక కొంపల్లి ఫిబ్రవరి-14).**

కొంపల్లి మున్సిపాలిటీలో అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి.మున్సిపాలిటీ ఏర్పడి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరువాత 5 మంది కమిషనర్లు విధులు నిర్వహించినప్పటికీ నటి నుండి నేటి వరకు టౌన్ ప్లానింగ్ విభాగంలో మాత్రం పర్మనెంట్ అధికారి లేకపోవడంతో కేవలం ఇంచార్జ్ గ వస్తూ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు.దానినే అదునుగా చేసుకొని స్థానిక నాయకులు కనుసైగల్లో మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి.జయభేరి పార్క్.నార్త్ ఎన్.సి.ఎల్.కాలనీలలో అనుమతులు లేని నిర్మాణాలు గల్లీగల్లీకి దర్శనం ఇస్తుంటాయి.5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కొంపల్లి మున్సిపాలిటీలో గత కమిషనర్ వెళ్లగా నూతనంగా వచ్చినా ప్రత్యేక అధికారి చంద్రమోహన్.కమిషనర్ కృష్ణారెడ్డి లు సమస్యలపై ఇప్పటికే అరా తీశారు.ఏ అధికారి వచ్చిన అనుమతులు లేని నిర్మాణాలపై ఎవ్వరు చర్యలు తీసుకోకపోవడం వెనకా ఉన్న మతలబు ఏంటని పలువురు అరా తీస్తున్నారు.గతంలో ఉన్న అధికారులు నాయకుల కనుసైగల్లో విధులు నిర్వహించిన అధికారులు ఇప్పుడు ఏ నాయకుడు లేకున్నా అక్రమ



నిర్మాణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో మరీ వచ్చేదెవరు. ఆపేదెవరు అంటూ అధికారులకు సవాల్ విసురుతూ యథేచ్ఛగా అనుమతులు లేని నిర్మాణాలను కొనసాగిస్తున్నారు.5 సంవత్సరాల నుండి ఒక్కసారి కూడా జిల్లా అధికారులు రాలేకపోవడంతో నిర్మాణాలు చనువుగా మారింది. ఇకనైన ఉన్నత ప్రత్యేక అధికారి మరియు కమిషనర్ అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకుంటారో లేదో చూడాల్సిందే.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో బన్సల్ కాలేజ్ విద్యార్థుల హవా

**చేవెళ్ల ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి):**



జేఈఈ మెయిన్స్ లాంటి కఠిన తరమైన పరీక్షలో బన్సల్ క్లాసెస్ హైదరాబాద్ విద్యార్థులు సరికొత్త రికార్డులు సృష్టించారు. ఇటీవల విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో బన్సర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వారిలో వేదాంత్ సరోఫ్ 99.84, వైభవ్ శివాలె 99.71, అరూప్ సర్కార్ 99.21, చింత పట్ల విశాల్ బాబు 96.5, ఉత్తీర్ణత సాధించి, టాపర్ గా నిలిచారు.ఈ సందర్భంగా బన్సల్ కాలేజీ బృందం సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో భాగంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఇచ్చి కళాశాల యాజమాన్యం ప్రోత్సహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నల్లగోని రమేష్ మాట్లాడుతూ.. తాము నాణ్యత గల విద్యతో పాటు ఒత్తిడి లేని విద్యను అందించడంలో ఎల్లప్పుడూ తాము ముందంజలో ఉంటామని జె ఈ ఈ ఫలితాలు నిదర్శనం అని చెప్పారు. ఉత్తమమైన ఇంజనీర్లను మరియు డాక్టర్లను, మన దేశానికి అందించే ఏకైక సంస్థ బన్సల్ క్లాసెస్ హైదరాబాద్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల జీఎం మామిడి నరేష్ రెడ్డి, డీన్ శ్వేతా నాయుడు, ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థుల స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు.




**కల్హే ర్. 13. ఫిబ్రవరి ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లా కల్హే ర్ మండల కేంద్రమైన కల్హేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం 10వ తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు చక్కగా బోధించారు విద్యార్థులు. అధికారులు ఉపాధ్యాయులు అలంకరణ భాగంగా కలెక్టర్గా నందిని, విద్యార్థిని డీ.ఈ.ఓ.గా నాందేవ్ విద్యార్థి ఎం.ఈ.ఓ.గా శిరీష, హెచ్.ఎం గా. మల్లేశం, అనుష్క, భాగ్య లక్ష్మీ, రజిత టీచర్లుగా వ్యవహరించారు. విద్యార్థులకు కల్హేర్ ఎం.ఇ.ఓ. జి.శ్రీనివాసులు, జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యా రాలు శ్రీమతి శైలజ, పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఉపాధ్యా యుని విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ అభినందించారు.

# 34శాతం పెరిగిన ఐస్ మేక్ రిఫ్రిజరేషన్ ఆదాయ వృద్ధి

**బంజారాహిల్స్, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :**



భారతదేశంలో వినూత్న శీతలీకరణ పరికరాల ప్రముఖ తయారీదారు సంస్థ ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ 34శాతం ఆదాయ వృద్ధి సాధించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న వ్యయాల కారణంగా లాభదాయకతలో కొన్ని అడ్డంకులు ఎదుర్కొన్నప్పటికీ, స్థిర మైన పనితీరును పెంచడానికి మేము సామర్థ్య మెరుగుదలలు వ్యూహాత్మక వృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూనే ఉన్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 500 కోట్లు, 2027-28 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 1,000కోట్ల మా ఆదాయ లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ దాని ఉత్పత్తి పోర్ట్ ఫోలియోను విస్తరించడం, కార్యాచరణ సామర్థ్యాలను పెంచడం, శీతలీకరణ విభాగంలో దాని స్థానాన్ని బలోపేతం చేయడానికి కొత్త మార్కెట్ అవకాశాలను అన్వేషించడం పై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో అధునాతన శీతలీకరణ, కోల్డ్ చైన్ నిల్వ పరిష్కారాలకు పెరుగుతున్న డిమాండ్‌తో ఈ అవకాశాలను ఉపయోగించు కోవడానికి ఐస్ మేక్ వ్యూహాత్మకంగా స్థానంలో ఉంది అని అన్నారు.

# జొన్న, మొక్కజొన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి.

**కల్హే ర్. 13. ఫిబ్రవరి ప్రజా జ్యోతి**



సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం కేంద్రం లో గల కృష్ణాపూర్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న జొన్న. మరియు మొక్కజొన్న పంటలను నారాయణఖేడ్ ఏ డి ఏ నూతన్ కుమార్ సహాయ సిబ్బంది ఏవో వెంకటేశం, ఏ ఈ ఓ కృష్ణవేణి అధికారులతో కలిసి పరిశీలించారు. జొన్న పంటపై పేను బంక కీటకాన్ని గుర్తించడం జరిగింది రైతు సోదరులు వారికి మందైన ఫిప్రోనిల్ 2 ఎం.ఎల్, ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలను రైతులు సంబంధిత ఏఈఓ వద్ద నమోదు చేసుకోవాలని తెలపడం జరిగింది . వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని తెలిపారు.

## బ్రహ్మాండంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- బ్రహ్మోత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**





**నందిగామ, ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):**

గ్రామాల ఆధ్యాత్మిక అభివృద్ధి బ్రహ్మోత్సవాలతో వెలుగు చూస్తుందని ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతి ఏటా జరిపే బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా ఉంటాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిలు అన్నారు. కేశంపేట్ మండల పరిధిలోని పోమాలపల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాలకు సంబంధించిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శకటోత్సవం (బండ్లు తిరుగుట) కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, అంతకుముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్యామ్ సుంధర్ రెడ్డి, విశాల శ్రవణ రెడ్డి,షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,పల్లె ఆనంద్ కుమార్,, మండల పార్టీ అధ్యక్షుడు వీరశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, భాస్కర్ గౌడ్, నేతలు కృష్ణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,బాలేశ్వర్, రమేష్, రాజు, గిరి యాదవ్ ఇబ్రహీం, కృష్ణ, మనోహర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలి

**- కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్**

**చేవెళ్ల ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):**



ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపాలిటీలో స్వచ్ఛభారత్ అభియాన్ లో భాగంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ వైద్యులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దీనికోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. అలాగే విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ హాస్పిటల్ స్వచ్ఛ చేవెళ్ల నినాదంతో ముందుకు సాగాలన్నారు. ర్యాలీలో విద్యార్థులు క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా అని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, నర్సులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డుల ప్రధానం

**- సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు**

**- 16న పబ్లిక్ గార్డెన్స్ లలితా కళా తోరణం వేదికగా నిర్వహణ**

**సోమాజిగూడ, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :**

సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న పబ్లిక్ గార్డెన్స్ లలితా కళా తోరణంలో సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డుల ప్రధానం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు లయన్ కిరణ్ పేర్కన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రముఖ సామాజిక సేవాసంస్థ సుచిరిండియా ఫౌండేషన్ 32వ సర్ సివి రామన్ టాలెంట్ సెర్చ్ పరీక్షను జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ పాఠశాలల్లో నిర్వహించిందని, దేశ వ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన 32వ జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో 20మందికి గోల్డ్ మెడల్స్, 40 మంది ర్యాంకర్స్ కి, 400 డిస్ట్రిక్ ర్యాంకర్స్ కి, 20 మందికి గురుబ్రహ్మ ఛత్రలయా పురస్కార్ అవార్డ్స్, రాష్ట్రా స్థాయి మెడల్స్ జిల్లా స్థాయి ర్యాంక్స్ సాధించిన యువ టాలెంట్ విద్యార్థులకు పబ్లిక్ గార్డెన్స్, లలితా కళా తోరణం లో ప్రదానం చేయనున్నారు అని సుచిరిండియా ఫౌండేషన్ నిర్వహకులు లయన్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సూచిరిండియా అధినేత, కాన్సల్ జనరల్ రిపబ్లిక్




ఆఫ్ బల్గేరియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డాక్టర్ లయన్ కిరణ్, సినీనటుడు రావు రమేష్ పాల్గొనున్నారని తెలిపారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అన్ని పథకాలను అమలు చేస్తాం



**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- కొందుర్గ్ మండలంలో 1.47 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**నందిగామ, ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):**

రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలంలోని రేగడి చిల్కమర్రి గ్రామంలో సి.ఆర్.ఆర్ ఎస్సీ ప్లాన్ క్రింద 15.00 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు పనులకు, 6.0 లక్షల డీఎంఎఫ్టి నిధులతో నిర్మించే సీసీ రోడ్డు, ఏస్.డీ.ఫ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా అదేవిధంగా ఉత్తరాస్ పల్లి గ్రామంలో డిఎంఎఫ్టి నిధులు 6.0 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మూట్ పూర్ గ్రామంలో సి.ఆర్.ఆర్ ఎస్సీ ప్లాన్ క్రింద 7.00 లక్షలతో సిసి రోడ్డు 3.00 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కొందూర్గ్ మండల కేంద్రంలో 20.00 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి, చిన్న ఎల్కి చెర్ల గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద పది లక్షల తో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా 50.00 లక్షల ఏస్.డీ.ఫ్ వీధులతో చిన్నలికిచెర్ల నుంచి మొగలిగిద్ద వరకు రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. గంగన్న గూడ గ్రామంలో ఎఫ్డిఆర్ నిధులు 41.00 లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన



చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదం వలన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వాగ్దానం చేసిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తామని, గ్రామాలలో అభివృద్ధితో పాటు రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలను ప్రారంభించామని మిగతా వాటిని కూడా దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు.రేగడి చిలకమర్రి నుండి రామచంద్రపురం వరకు బిటి రోడ్డు ను కూడా తొందరలో మరమ్మత్తుల పనులు మొదలు పెడతామని అలాగే మధ్యలో కల్వర్టులకు సంబంధించి సుమారు మూడు కోట్ల వరకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. టేకులపల్లి బ్రిడ్జి, లాలాపేట బ్రిడ్జి, కొందుర్గు ఉమ్మెంతాల రోడ్డు, ముఖ్యమైన రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో.

**కల్హ్ ర్. 13. ఫిబ్రవరి ప్రజా జ్యోతి**



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హ్ ర్ జాతీయ రహదారి 161 పై చెడిపోయినా రోడ్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన రోడ్ల పనులు చేయడంలో ప్రస్తుత పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. రోడ్లు చెడిపోవడం వలన చాలా ప్రమాదాలు జరుగుతాయన్న రోడ్ల పనులు ప్రారంభించకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాస్తారోకోలో బీఆర్ఎస్ నాయకులు. రామ్ సింగ్ ఎస్టీ నాయకుడు. కోఆప్షన్ జిల్లా మెంబర్ డాక్టర్ అలీ. జడ్పిటిసి మాజీ తాజా నర్సింహారెడ్డి.కుమ్మరి సాయిలు. శ్రీరామ్ దిలీప్. రాములు నాయక్ టీచర్.కుమార్ ప్రముఖ బి ఆర్ ఎస్ నాయకులు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# సమానత్వ సమాజం కోసం సమరం చేద్దాం

సిద్దిపేట ప్రజాజ్యోతి :

మాదిగ జాగృతి సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో సమతా మూర్తి సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ గారి 648 వ జన్మదినం సందర్భంగా మాదిగల ఆత్మీయ సన్మాన సమ్మేళనాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షెడ్యూలు కులాల వర్గీకరణ మరియు సామాజిక న్యాయం కొరకు సుదీర్ఘంగా గత 30 సంవత్సరాలుగా కొనసాగుతూ వచ్చిన ప్రజాస్వామిక ఉద్యమంలో వివిధ వేదికల ద్వారా ప్రాతినిధ్యం వహించిన ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉద్యమించిన నాటి నుండి నేటి వరకు ఉన్న సీనియర్ నాయకులకు అందరికీ మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో మాదిగ జాగృతి సంఘం రాష్ట్ర నాయకులు డా. మంద బాబు, వేముల మల్లికార్జున్, బోయ రాజన్ మరియు కర్రోళ్ల రవిబాబు లు మాట్లాడుతూ సమానత్వ సమాజం కోసం సమరం చేసిన సమతా మూర్తి సద్గురు సంత్ గురు రవిదాస్ మహారాజ్, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు మాన్యవర్ కాన్సిరాముల ఆలోచన ప్రకారం చూసినప్పుడు రాజ్యాధికారం అనే వాటాతో పోల్చుకుంటే వర్గీకరణ అంశం చిన్నదైనప్పటికీ 30 సంవత్సరాలుగా దేశంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని అగ్రకుల రాజకీయ పార్టీలు మాదిగ జాతిని సామాజిక, ఆర్థిక, రాజకీయ పురోగతిని సాధించకుండా కావాలని అణిచివేస్తూ వచ్చాయి అయినప్పటికీ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ద్వారా షెడ్యూల్ కులాల వర్గీకరణ చట్టబద్ధం చేయక తప్పని పరిస్థితుల్లో చేయటం జరిగింది కానీ ఇక మాదిగల అంతిమ లక్ష్యం సామాజిక సాంస్కృతిక పోరాటంతో సమస్త రంగాలలో సమ ప్రాతినిధ్యం కొరకు పోరాడుతూనే రాజ్యాధికారమే



ధ్యేయంగా పనిచేయాలని సంత్ గురు రవిదాస్ మహారాజ్ స్ఫూర్తితో సమత రాజ్యాన్ని నిర్మిద్దాం రిజర్వేషన్లు రాజ్యాంగం కల్పించిన హక్కు రాజ్యాధికారం జన్మజన్మల హక్కు మాదిగల వృత్తి రాజ్యాన్ని పాలించటం అని, మాదిగలు ఓటు యంత్రాలుగా కాకుండా రాజ్య సింహాసనం మీద ఉండాలని దీని కొరకే నేటి నుండి మహనీయుల ఆలోచన మార్గంలో మాదిగలు పనిచేస్తూనే వర్గీకరణ ఫలితాలను నేటి యువతరం అందిపుచ్చుకునే విధంగా కృషి చేయాలని మిగిలిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూలు తెగలు మరియు వెనుకబడిన తరగతుల వర్గాలను సోదర భావంతో కలుపుకొని లక్ష్యసాధన దిశగా కలిసి పని చేద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో మాదిగ జాగృతి సంఘం నాయకులు లింగంపల్లి భాస్కర్, ఎంఆర్పిఎస్ మరియు వివిధ వేదికలలో పనిచేసిన మాదిగ నాయకులు గుర్రాల శ్రీనివాస్, పెద్దమాతరి బాబు, ఎనగందుల యాదయ్య, బొందని రాజమల్లు, యాదగిరి, షేర్పల్లి, యాదగిరి సిహెచ్. కనకయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# శివ తత్వం మహా శక్తివంతమైన మోక్ష మార్గం

- ప్రతినిత్యం సాధన చేస్తేనే సత్ఫలితాలు లభిస్తాయి..
- స్వాములు సమయానికి పూజ కార్యక్రమలలో పాల్గొనాలి..
- శ్రీ శ్రీ కమ్మరి భూపాలా చారి గురుస్వామి

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 13 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ అత్యంత వైభవంగా జరుపుకోవడం జరిగింది. పాలలో నుండి నెయ్యిని తీసుటకు ఎంత కష్ట పడాలో భగవంతుని సాన్నిధ్యం చేరుటకూ సాధన చేయాలని గురుస్వామి శ్రీ కమ్మరిభూపాలాచారి తెలిపారు. చౌడాపూర్ మండల కేంద్రంలో తొంట చిన్నయ్య స్వగృహంలో ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజ అత్యంత వైభవంగా సుమారు 800 వందల మంది శివ స్వాములతో కలిసి కనుల పండుగగా గురుస్వామి శ్రీ శ్రీ కమ్మరి భూపాలాచారి,కమ్మరి నర్సింలు,ఎరుకలి యాదయ్య,మారుతీ చారి నిర్వహించారు.ఈ సందర్భంగా కమ్మరి భూపాలా చారి గురుస్వామి మాట్లాడుతూ...శివ స్వాములు సమయానికి పూజ కార్యక్రమలను సందర్శించి శివానుగ్రహం పొందాలని



అన్నారు.అలాగే శివ పంచాక్షరీ మంత్రమంలో ఆ పరమేశ్వరుడు దాగి ఉన్నాడని,సాధన ద్వారా దర్శన భాగ్యం కలుగుతుందని అన్నారు. ఎనకటి (పురాతన) కాలంలో యోగులు,ఋషులూ తదేక నిష్ఠతో తపమాచరించి శివానుగ్రహం పొందేవారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోండి యాదయ్య,సత్య నారాయణ, రామకృష్ణ,నర్సింలు,వెంకట్ రాం రెడ్డి, చౌడాపూర్ గురుస్వాములు కమ్మరి నర్సింలు,ఎరుకలి యాదయ్య, జకారం గురుస్వామి మారుతీ చారి,కుల్కచర్ల చెన్నయ్య, హరీష్, అంజి, నర్సింలు, శివ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 14 అంటే కేవలం వాలెంటెన్స్ డే కాదు.. ! పుల్వామా అమరవీరుల సంస్మరణ దినం.

- అనిల్ కుమార్ రజక వికారాబాద్ జిల్లా బీజేవైఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్

పరిగి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):

ఫిబ్రవరి 14 అంటే కేవలం వాలెంటెన్స్ డే మాత్రమే కాదు భారతదేశ రక్షణలో వీరమరణం పొందిన పుల్వామా అమరవీరుల సంస్మరణ దినం అని వికారాబాద్ జిల్లా బీజేవైఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక పేర్కొన్నారు. దేశ రక్షణలో రాజీలేని పోరాటం చేస్తూ.. వీరమరణం పొందిన అమరులను స్మరించే దినంగా ఫిబ్రవరి 14న నిర్వహించుకోవాలని యావత్ యువతకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా విదేశీ ముష్కరుల చేతిలో వీరమరణం పొందిన వీర జవాన్ల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకొని భరతమాత సేవలో తరలిరావాలని కోరారు. ప్రేమ ముసుగులో విస్పంకల చేష్టలకు పాల్పడుతున్న యువత కళ్ళు తెరిచి, బుద్ధితో వ్యవహరించాలని సూచించారు. 2019 ఫిబ్రవరి 14వ తేదీన కాశ్మీర్ రాష్ట్రంలోని పుల్వామా దగ్గర వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి చేకూరేలా క్యాండిల్ ర్యాలీలు నిర్వహిస్తూ ఫిబ్రవరి 14న అమరవీరుల సంస్మరణంగా నిర్వహించుకుందాం, భరతమాత సేవలో తరలివద్దాం అని పిలుపునిచ్చారు.



## న్యాయమూర్తి పై దాడిని తీవ్రంగా ఖండించిన

- "సీనియర్ న్యాయవాది హరికృష్ణ

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



ఎల్బీనగర్ కొత్తపేట లోని న్యాయస్థానం కోర్టులో న్యాయమూర్తి పై దాడి ఘటనను అడ్వకేట్ హరికృష్ణ తీవ్రంగా ఖండించారు. ఒక కేసులో కరణ్ సింగ్ అనే వ్యక్తికి రంగారెడ్డి కోర్టులో 9 ఎడిజే కోర్టు న్యాయమూర్తి హరీష మహిళా జడ్జ్ అతనికి జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని నిందితుడు కరణ్ సింగ్ జడ్జి పై చెప్పు విసరడం చాలా దారుణమైన సంఘటన ఈ విషయాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ దేశంలో న్యాయమూర్తులకు న్యాయవాదులకు సరైన రక్షణ లేకుండా పోయింది. న్యాయం చేయడం కోసం న్యాయమూర్తులు ఉంటారు వారిపై ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం. న్యాయ మూర్తులకు న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కక్షిదారుల నుంచి నేరస్తుల నుంచి రక్షణ కల్పించాలని మేము ప్రధానంగా డిమాండ్ చేస్తున్నాం నిందితున్ని తీవ్రంగా శిక్షించాలని కోరుకుంటున్నాం. అడ్వకేట్ హరికృష్ణ మాట్లాడుతూ నేటికీ ఈ సమాజంలో నేరాలు వాటి గల శిక్షలు గురించి ప్రజల్లో ఎలాంటి అవగాహన లేదని అందుకే చాలా దారుణాలు జరుగు తున్నాయని ఈ సందర్భంగా అన్నారు.

## అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన

- యువ నాయకుడు వేణు పట్వారి

బషీరాబాద్ ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి



బషీరాబాద్ మండల నవాంద్గీ గ్రామంలో నక్క బాలప్ప గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ బుధవారం రాత్రి మరణించారు విషయం తెలుసుకున్న యువనాయకుడు వేణు పట్వారీ అంత్యక్రియలకు 5000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో శేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలుర వసతి గృహంలో విద్యార్థి మృతి బాధకరం

- గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్

పరిగి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని గిరిజన ఆశ్రమ బాలుర వసతి గృహంలో పదవ తరగతి చదువుతున్నా నేనావత్ దేవేందర్ అనే విద్యార్థి గుండెపోటుతో మృతి చెందడం పై గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ తన ప్రగాఢ సంతాపం తెలిపారు. పరిగి లోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థి నేనావత్ దేవేందర్ మృతి చాలా బాధాకరమని విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని వారికి ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలని, అలాగే లక్ష రూపాయల సహాయంతో పాటు 12 లక్షల ఎస్టి రుణ సదుపాయం కల్పిస్తామని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కమలాకర్ రెడ్డి తెలిపారు. విద్యార్థి మరణం తీరని లోటని నేనావత్ దేవేందర్ ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని శ్రీనివాస్ నాయక్ అన్నారు. అదేవిధంగా గిరిజన విద్యార్థి సంఘం నాయకులు గిరిజన సంఘ నాయకులు రాజకీయ పార్టీ నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# గిరిజన బాలుర హాస్టల్ విద్యార్థి మృతి

**- మృతి పై అనుమానం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు**

కుల్కచర్ల మండలం ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి



కుల్కచర్ల మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహంలో 10వ తరగతి చదువుతున్న నేనావత్ దేవేందర్ (15) విద్యార్థి అనుమానాస్పద మృతి చెందాడు రాత్రి పడుకున్న విద్యార్థి తెల్లారిన లేవకపోవడంతో హాస్టల్ సిబ్బంది పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆసుపత్రి వైద్యులు పరీక్షించి కొన్ని గంటల ముందే మృతి చెందినట్టు నిర్ధారించారు వసతి గృహంలో ఏదో జరిగిందని విద్యార్థి తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు దీనిపైన కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అన్వేష్ రెడ్డి తెలిపారు.

# సిసి కెమెరాలకు 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన

**- సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్**




బషీరాబాద్ ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి

బషీరాబాద్ మండల పోలీస్ స్టేషన్లో గురువారం రోజు ఎస్ఐ పి శంకర్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి టెక్నీషియన్ వారికి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది, ఈ సందర్భంలో ఎస్ఐ పి శంకర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో గ్రామీణ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరాల సంఖ్య తగ్గించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. వివిధ గ్రామాలలో కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇట్టి సీసీ కెమెరాలకు ఆర్థిక సాయం అందించినందుకు సొసైటీ వైస్ చైర్మన్ కు ఎస్ఐ అభినందించారు.సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ సిసి కెమెరాల వల్ల ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగ పడుతుందని ఒక సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. నేరస్తులను పట్టుకోవడానికి సిసి కెమెరా పాత్ర ఎంతో ఉంటుందని, వీధులలో వ్యాపారస్తులు మీ షాప్ లలో తప్పకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి డాక్టర్ నర్సింలు, సంతోష్, రియాజ్, శ్రీ కాంత్, ఇసాక్, ముక్తార్, షైబాష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు షీ టీమ్స్ పట్ల అవగాహన సదస్సు






చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 13 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పరిగి డివిజన్ షీ టీం సభ్యురాలు మనీషా, శోభారాణి, జెడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ పాఠశాల విద్యార్థులకు షీ టిమ్స్ పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి మాట్లాడుతూ షీ టీమ్స్ అనేది తెలంగాణ పోలీసుల విభాగంలోని మహిళల భద్రత, రక్షణ కోసం ఏర్పాటు చేసిన బృందం, ఈ బృందాలు, పాఠశాల విద్యార్థినులపై మహిళలపై వేధింపులు, అసభ్యకరమైన ప్రవర్తనలకు చట్టపరంగా శిక్ష విధిస్తారు అని చెప్పడం జరిగింది. మీపై ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే డైల్ నెంబర్ 100 మరియు 181 సంప్రదించాలని తెలియజేయడం జరిగింది,అదేవిదంగా బాల్య వివాహాలను నిరోధించడానికి కూడా కృషి చేస్తమన్నారు బాల్య వివాహాలు అరికట్టడానికి 1098 కి కాల్ చేయండి అన్నారు. షీ టీమ్స్ ను తెలంగాణ రాష్ట్రంలో 2014, అక్టోబర్ 24న ప్రారంభించరు అన్నారు. నిఘా ఉంచి... వలపన్ని పట్టుకుంటారు మహిళలు, విద్యార్థినులను వేధిస్తున్నారని బాధితులు ఫిర్యాదు చేస్తే షీ బృందాలు రంగంలోకి దిగుతాయి. మఫ్టీలో ఉండి నిఘా పెడతారు. ఆకతాయిలను గుర్తించిన తర్వాత వారు చేసే పనులను రహస్యంగా రికార్డింగ్ చేస్తారు. రెండు, మూడు రోజులు చూస్తారు. తర్వాత వలపన్ని పట్టుకుంటారు. ఇలా మొదటి సారి పట్టుబడితే తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి పంపిస్తారు. రెండోసారి ఇలా పట్టుడితే మాత్రం కేసు నమోదు చేస్తారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి భాగ్యవతి, పాఠశాల చైర్మన్ అలవేలు రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఓకే డఫాలో నష్టపరిహారం చెల్లింపు




కొడంగల్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్ :

పారిశ్రామిక వాడకు భూములను ఇచ్చేందుకు సమ్మతించిన రైతులకు ఒకే దఫాలో నష్ట పరిహారాన్ని అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో పారిశ్రామిక వాడ ఏర్పాటు కోసం అసైన్డ్ భూములకు సంబంధించిన దుద్యాల్ మండలం లగచర్ల గ్రామ రైతులతో కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... పారిశ్రామిక వాడకు భూములను ఇచ్చేందుకు సమ్మతించిన రైతులకు చెక్కుల రూపంలో నష్టపరిహారంతో పాటు అప్రూవ్ లేఅవుట్ ప్రకారం ఇంటి స్థలాలను కేటాయించడం జరుగుతుందన్నారు. భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు, రైతుల సూచనలు తదితర అంశాలపై జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశంలో కూలంకుశంగా చర్చించడం జరిగింది. లగచెర్ల గ్రామంలోని సర్వే నెంబర్ 102 లో 36 మంది రైతులకు సంబంధించిన 58 ఎకరాల భూమి ఉందని దీనిపై రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి సర్వే నెంబర్ భూమిలో 5 మంది రైతులు మరణించగా వారి వారసులుగా సోమవారంలోగా సమ్మతి పత్రాలను అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఎకరానికి 20 లక్షలు, ఎకరానికి 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, అర్హతల మేరకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓ.వి.టీ. శారద, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, దుద్యాల తహసిల్దార్ కిషన్, మరియు లగచెర్ల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో వినూత్న రీతిలో బోధన చేస్తున్న ఉపాధ్యాయులు





**– ప్రభుత్వ పాఠశాలను సందర్శించి సంతృప్తి చెందిన ఫౌండేషన్ సభ్యులు**

**కోడంగల్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి న్యూస్ :**

ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ(FLN) స్టేట్ టీం సభ్యులు జే మరియు షార్లెట్, మండల నోడల్ అధికారి నారాయణ గారు హుస్సేన్‌పూర్‌లోని మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల (MPPS)ను పరిశీలించారు మరియు ఫలితం చాలా సానుకూలంగా ఉంది. పాఠశాల సిబ్బంది క్రాంతి కుమార్ మరియు ఉపాధ్యాయురాలు సంధ్య లు ప్రదర్శించిన బోధనా ప్రమాణాలు బృందాన్ని పూర్తిగా ఆకట్టుకునేలా చేశాయని ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతి కుమార్ తెలిపారు. ఉపాధ్యాయులు అసాధారణమైన బోధనా నైపుణ్యాలను ప్రదర్శించారని, విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్ర భావనలను అందించడానికి వినూత్నమైన మరియు ఆకర్షణీయమైన పద్ధతులను ఉపయోగిస్తున్నారని పరిశీలన బృందం గుర్తించింది. అధిక-నాణ్యత విద్యను అందించడంలో సిబ్బంది అంకితభావం, ఉత్సాహం మరియు నిబద్ధతను బృందం ప్రశంసించింది. హుస్సేన్‌పూర్‌లోని MPPS బోధనా ప్రమాణాలపై బృందం సంతృప్తి చెందడం అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్ర నైపుణ్యాలలో దృఢమైన పునాదిని అందించడానికి పాఠశాల చేస్తున్న ప్రయత్నాలను నొక్కి చెబుతుంది. ఈ సానుకూల అంచనా పాఠశాల సిబ్బంది కృషి మరియు వృత్తి నైపుణ్యానికి నిదర్శనం, వారు సహాయక మరియు సమగ్ర అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ స్టేట్ టీం పాఠశాల సిబ్బంది ని తన విద్యార్థులకు అద్భుతమైన విద్యను అందించడంలో తన ప్రయత్నాలను కొనసాగించడానికి ప్రేరణాత్మక కారకంగా పనిచేస్తున్నారు అని ప్రశంసించడం జరిగింది.

# విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: షి టీమ్ పోలీసులు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి13:**

మహిళలు,విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు తెలిపారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టి సేప్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని షీ టీం పోలీసులు చెన్నయ్య, బాలరాజు తెలిపారు. ఈ రోజు మద్దూర్ మండలం, నిడ్చింత గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు స్కూలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు, మహిళలు టీ సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రయాణం చేసే సమయంలో తప్పక ఉపయోగించుకోవాలని తెలిపారు. మహిళలు, బాలికలు ఎక్కువగా తెలిసిన వారితోనే వేధింపులకు గురవుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ధైర్యంగా ఉండి షి టీమ్ పోలీసులకు సెల్ నెం.8712670398 కి లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని పోలీసులు సూచించారు. అలాగే విద్యార్థులు సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల సమయం వృధా తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని సెల్ఫోన్లో తమ ఫోటోలను అప్లోడ్ చేస్తే వాటిని అదునుగా చూసుకుని సైబర్ నేరగాళ్లు డిపి లను అశ్లీలంగా తయారు చేసి మోసం చేస్తారని కావున అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చదువు పై దృష్టి సాధించాలని కోరారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారని అలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాల ఆహ్వాన పత్రిక

**మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్ కు అందించిన జీవన్గి గ్రామ పెద్దలు**



**బషీరాబాద్ ఫిబ్రవరి 13 ప్రజాజ్యోతి**

బషీరాబాద్ మండల జీవన్గి గ్రామములో ప్రసిద్ధిగాంచిన శ్రీ మహాదేవ లింగేశ్వర దేవస్థానం జాతర ఉత్సవాలకు రావాలని అహ్వాన పత్రిక ను గురువారం రోజు తాండూర్ మాజీ ఎమ్మెల్యే యం నారాయణ రావు మహరాజ్ కు వారి నివాసం నందు జీవన్గి ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలు ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునీందర్ రెడ్డి, మాధవరెడ్డి, మాణిక్ రెడ్డి, వెంకటరెడ్డి , నర్సిరెడ్డి, నరేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, బసప్ప, శరణప్ప, వెంకటప్ప, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డులో రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటుకు కృషి

**–డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**





**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు,అండర్ గ్రాండ్ డ్రైనేజీలు,ఓపెన్ డ్రైనేజీలను పూర్తి చేసెందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 8,13,17,22 వ వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు ఓపెన్ డ్రైనేజీ పనులను భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రతి వార్డులో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను,ఓపెన్ డ్రైనేజీలను పూర్తి చేస్తానని, వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణా రావ్, మాజీ కౌన్సిలర్లు జక్కారాజు, కావలి శీను,తీగల సునేంద్ర, బాదాం సునీత, నిజా ముద్దీన్, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ కుమారిని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి



**చిన్నంబావి మండలం వనపర్తి జిల్లా (ప్రజా జ్యోతి 13)**

చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఈశ్వరమ్మ కుమారుడు గత మాసంలో ప్రమాదవశాత్తు బైక్ మీద నుండి కింద పడి తీవ్ర గాయాలపాలై వెన్నెముక విరిగి కాళ్లు చచ్చు బడితీవ్ర మనోవేదన చెందిన విషయం తెలుసుకొని మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి ఆ కుటుంబాన్ని మనోధైర్యాన్ని ఇచ్చి ఆర్థికంగా సహాయం ఐదు వేల రూపాయలు అందించారు, కళాకారుడు ప్రజాసేవకుడు సంజీవులు మరణించిన సందర్భంలో మేము అమెరికాలో ఉన్నామని ఆ కుటుంబా నికి పెద్దదిక్కు కోల్పోవడం చేతికి వచ్చిన కుమారుడు మంచం పై ఉండడం చాలా బాధాకరమైన విషయం అన్నారు ,ఆ కుటుంబానికి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఇస్తామని జెడ్పిటిసి ఉన్నారు, వీరితోపాటు మాజీ ఎంపిటిసి లక్ష్మి కుర్మయ్య .టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డేగ శేఖర్. ఉన్నారు.

## జోగులాంబ దేవి సన్నిధిలో అఖండ భజనలు



**అలంపూర్, ఫిబ్రవరి 13,(ప్రజా జ్యోతి) :**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో వెలసిన జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల్లో అఖండ భజన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అఖండ భజన కార్యక్రమాలను ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం భజన కళాకారులచే ఓం నమ:శివాయ పాటలతో అఖండ భజనలు నిర్వహిస్తున్నట్లు భజన కళాకారుల సంఘం నాయకులు చిన్న కృష్ణయ్య, బుక్కాపురం మద్దిలేటి, గొందిమల్ల శ్రీనివాసులు, సింగవరం శ్రీనివాసులు, కే.నరసింహ, కాశీపురం శ్రీనివాసులు, గొందిమల్ల మురళీధర్ రెడ్డిలు తెలిపారు. స్వామివారి నామాన్ని స్మరిస్తూ అఖండ భజన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భజన కళాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. అఖండ భజనల సందర్భంగా ఆలయం తరఫున భజన కళాకారులకు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈవో పురేందర్ కుమార్ తెలిపారు. భజన కళాకారులకు భోజనం, వసతి సౌకర్యం, ప్రతి భజన బృందానికి లడ్డు ప్రసాదం, స్వామివారి శాలువా, మెమొంటోళ్లు అందజేస్తున్నట్లు తెలిపారు. భజన కళాకారులు అధిక సంఖ్యలో అఖండ భజన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఈవో పురేందర్ కుమార్, నిర్వాహకులు కోరారు.

# అవినీతికి పాల్పడిన ఆలయ ఈఓ ని తక్షణమే సస్పెండ్ చెయ్యాలి

**- ఆలయాలకు అభివృద్ధి కొరకు కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి వచ్చినప్పటికీ ఆలయాలను ఏమాత్రం అభివృద్ధి చేయడం లేదు**

**- ఆలయాల పేరుతో ఆస్తులుసంపాదించుకున్న ఈ ఓ**

**- ఎవరైనా ప్రశ్నిస్తే ఎవరికి సరైనటువంటి సమాధానం ఇవ్వడం లేదు**

**- వెంకటేష్ ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)**

గురువారం రోజున హైద్రాబాద్ లోని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య కార్యదర్శి ఎమ్,ఎస్,ఎస్. సోమరాజు ని కలిసి ఈఓ పురేందర్ పై పిర్యాదు చెయ్యడం జరిగింది.ఎన్ ఎస్ యు ఐ గద్వాల జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ..గత కొన్ని సంవత్సరాలనుండి అలంపూర్ జోగులాంబ మరియు జమ్ములమ్మ, పాగుంట ఆలయాలకు ఆలయ అధికారిగా ఉంటూ,అవినీతికి పాల్పడుతూ కోట్ల రూపాయల ఆస్తులు కూడ పెట్టుకొని,అధికార దుర్వినియోగం చేస్తున్నాడు.కొన్ని సంవత్సరాలనుండి ఆలయాలలో అడిట్ నిర్వహించడం లేదని భక్తులు ఆలయాలకు ఇచ్చే కానుకలకు చెక్కులకు లెక్క పత్రం లేకుండా కజేస్తున్నారు అని బ్యాంకు అధికారులు కూడ ఆలయ ఈఓ కావడంతో అడ్డు చెప్పకుండా వారికీ సహకరిస్తున్నారు అని అలాగే భక్తులకు సరైన మౌలిక సదుపాయలు కల్పించకుండా,ఆలయాలను బ్రష్టు పట్టిస్తున్నారు అని ఆధారాలతో దేవాదాయ మంత్రి వర్యులు ముఖ్య కార్యదర్శి సోమరాజుకి తెలియజేయడం జరిగింది.సోమరాజు వెంటనే స్పందించి దేవాదాయ కమిషనర్ తో చర వాణి లో మాట్లాడి వెంటనే విచారణ జరిపి నాకు రిపోర్ట్ ఇవ్వాలని కమిషనర్ ని కోరారు.

# విద్యార్థులకు విద్యతోపాటు, నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు





**గద్వాల ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడంతో పాటు,నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులకు ఆదేశించారు.గురువారం గద్వాల మండలంలోని పుటాన్ పల్లి గ్రామంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల(గర్ల్స్)ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాలలో పరిస్థితులను సమీక్షించి,విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.మధ్యాహ్న భోజన తయారీ విధానాన్ని నిశితంగా పరిశీలించి,విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి,విద్యార్థుల హాజరు శాతం మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.పాఠశాల పరిసరాలను పరిశీలించిన అదనపు కలెక్టర్, పరిశుభ్రత విషయంలో ఎప్పుడూ శ్రద్ధ వహించాలని అన్నారు,అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించి, వారు ఏ విధంగా చదువుతున్నారు,ఏయే సబ్జెక్టులపై ఆసక్తి చూపుతున్నారు అనే విషయాలను తెలుసుకున్నారు.విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచే విధంగా వారికి ఉత్తమ విద్య అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొంటూ,వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేలా చదువు,విలువలు,క్రమశిక్షణ కలిగి ఉండేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి





-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి ప్రతినిధి)

జిల్లాలోని ప్రతి గ్రామంలో ఇల్లు లేని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఎంపీడీవోలను ఆదేశించారు. గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవోలతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఎంపిక చేసిన ప్రతి గ్రామంలో ఇల్లు లేని అర్హులైన నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కారాదని, అందుకు పూర్తి బాధ్యత అధికారులు వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నిర్మించనున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ పనులను నాణ్యతతో కూడిన పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అందుకు అధికారులు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎంపిక ప్రక్రియలు అత్యంత పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో రానున్న ఎండాకాలంలో నీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అవసరమైన దగ్గర మరమ్మత్తులు పూర్తి చేసేందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించాలని ఎంపీడీవోలను కలెక్టర్ సూచించారు.ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం పచ్చదనం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్రామాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని 20 మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా మీ సేవ సెంటర్లలో అధిక వసూళ్లు

-గాలి ఉన్నప్పుడు తూర్పు పోయాలన్నట్టు మీ సేవ సెంటర్ల తీరు అలాగా ఉంది

-జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో

-ఏవో నరేందర్ కి వినతి పత్రం అందజేసిన ప్రజా సంఘ నాయకులు




గద్వాల( ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 13:

జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మీసేవ సెంటర్లో అక్రమంగా వసూలు చేస్తున్న మీసేవ ఆపరేటర్ల పైన చర్యలు తీసుకోవాలని అయ్యా ప్రజా సంఘ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో నరేందర్ కు వినతిపత్రం ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ..గద్వాల జిల్లా వ్యాప్తంగా మీసేవ సెంటర్లో ప్రతిదానికి 100 నుంచి 200 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు మీ సేవ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలి అలాగే మీసేవ సెంటర్లు ధరల పట్టిక బోర్డు మీసేవ సెంటర్లో ఏమాత్రం ధరల బోర్డు కనిపించడం లేదని వాటి స్థానంలో కొత్త ధరల పట్టిక బోర్డును ఏర్పాటు చేసి అక్షరాలు పెద్దవిగా ఉండేటట్టు చూడాలని కోరారు.ఈడీఎం నామమాత్రంగా తనిఖీలు చేసి చూసి చూడనట్టుగా మీసేవ సెంటర్లను వదిలి వేస్తున్నారని మీసేవ సెంటర్లు ఆడింది ఆట పాడింది పాటగా గద్వాల్ జిల్లా వ్యాప్తంగా అధిక వసూళ్లకు పాల్పడుతున్న మీసేవ సెంటర్లను తనిఖీ చేసి మీసేవ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి మరియు మండల కేంద్రాలలో ధరణి రిజిస్ట్రేషన్లలో అధిక వసూళ్లకు పాల్పడుతున్న మీసేవ నిర్వాహకులు ఒక గుంట పొలం నుంచి ఒక ఎకరా వరకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా అధిక ధరలు వసూలు చేస్తున్నారని వాటి పైన కూడా సమగ్రమైన దర్యాప్తు చేయాలని కోరారు. అధిక వసూళ్లు తీసుకుంటున్న మీ సేవ ఆపరేటర్లను ఐడిలను తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు హాలింపాష సిపిఐఎంల్ న్యూ డెమోక్రసీ నాయకులు జమ్మిచేడు కార్తీక్ టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి సుభాన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బీరెల్లి దానయ్య,గంజిపేట కోళ్ల అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఈ-ఫైలింగ్ ద్వారా పేపర్ విధానానికి స్వస్తి

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు

నాగర్ కర్నూల్,ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి



రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం జిల్లాలోని బార్ అసోసియేషన్ సభ్యులకు నిర్వహించిన ఈ- ఫైలింగ్ శిక్షణ కార్యక్రమానికి ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా రాజేష్ బాబు మాట్లాడుతూ ఈ- ఫైలింగ్ విధానం వల్ల ఖర్చుతో పాటు సమయం తగ్గుతుందని,న్యాయవాది తన ఆఫీసు నుంచి ఈ ఫైలింగ్ చేసుకోవచ్చని,ఈ-ఫైలింగ్ విధానం వల్ల పేపర్ విధానానికి స్వస్తి చెప్పవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి.సవిత, కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి,జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, జూనియర్ సివిల్ జడ్జి కావ్య,సెకండ్ అడిషనల్ జడ్జి శ్రీ నిధి,నాగర్ కర్నూల్,కొల్లాపూర్,అచ్చంపేట, కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు మానుకోవాలి

-మాజీ ఎమ్మెల్యే ను సూచించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



నారాయణఖేడ్:

ప్రభుత్వం పైన మరియు శాసనసభ్యులు సంజీవరెడ్డి పైన అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ని సూచించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగన్న రమేష్ చౌహాన్ . గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఎనిమిదేండ్లు నారాయణఖేడ్ నియోజకవర్గానికి పరిపాలించిన మాజీ ఎమ్మెల్యే రోడ్డుపైన ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. గతంలో బంద్రాన్ పల్లి, అనంతసాగర్,సత్యగామ, చందాపూర్, జుకల్ గ్రామల నుండి నారాయణఖేడ్ పట్టణం వరకు అసలు రోడ్డు సౌకర్యం లేకుండే కానీ గత మాజీ శాసనసభ్యులు పట్లోళ్ల కిష్ట రెడ్డి కృషితో రోడ్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల నుండి ఆ రోడ్డుకు కనీసం గుంతలను పూడ్చడం చేతగాలేదు కానీ ఇప్పుడు వచ్చి రోడ్డు మీద ధర్నాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి 10 సంవత్సరాల నుండి పరిపాలించింది కదా మరి ఎందుకు రోడ్డు వేయలేకపోయావు భూపాల్ రెడ్డి అన్నారు. ఇకనైనా బుద్ధి మానుకొని కొత్త ప్రభుత్వ సహకరించి విలువలతో కూడిన సలహాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పండరి రెడ్డి,మాణిక్యం, మాజీ ఎంపీటీసీలు,నాగబుషన్ రెడ్డి,శివ రెడ్డి,అశోక్ రెడ్డి,వినయ్ మాజీ సర్పంచ్,అంజి రెడ్డి, సంగమేశ్వర్ పాటిల్,శంకర్ మేస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏడిఏ



కౌడి పల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి13

మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గేటి సమీపంలో గల పిఎసిఎస్ సొసైటీ ఫర్టిలైజర్ దుకాణాన్ని గురువారం ఏడీఏ పుణ్యవతి ఏవో స్వప్న జాదవ్ తో కలిసి తనిఖీ నిర్వహించారు షాపులోని రిజిస్టర్ బిల్ పుస్తకాలను ఆమె తనిఖీ చేశారు ఎంఆర్పి ధరలకే ఎరువులను విక్రయించాలని ,నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రస్తుత వరిలో ఆశిస్తున్న కాండం పురుగు సమస్య కారణంగా యూరియాని తగ్గించాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ దుర్గా గౌడ్ సిబ్బంది కిషన్ ,అనిల్ తదితరులు ఉన్నారు.

# ఓటమి గెలుపుకు నాంది

-క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

-పోతంశెట్టిపల్లి ప్రీమియర్ లీగ్ (పిపిల్ ) సీజన్ 03

-విజేతలకు రూ. 25000/

-నగదు బహుమతి అందించిన

-కాంగ్రెస్ నేత నాయిని వెంకట్ గౌడ్ (గజిని)



కొల్చారం (ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 13 :

క్రీడలలో గెలుపు ఓటములు సహజమని నేటి ఓటమి రేపటి గెలుపుకు నాంది అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) స్పష్టం చేశారు. మండల పరిధిలోని పోతాంశెట్టిపల్లి గ్రామంలో (పిపిల్ ) సీజన్-03 టోర్నమెంట్ నిర్వహించగా ఫైనల్ మ్యాచ్లో విన్నర్ గా గెలుపొందిన విజేతలకు అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) 25,000 రూపాయలు నగదు బహుమతిని ఫైనల్ విజేత టీం సభ్యులకు అందజేశారు .ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ క్రీడల్లో ఓడిన గెలిచిన క్రీడా నైపుణ్యం అభివృద్ధి చెందుతుందన్నారు . క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు, యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడలు క్రమశిక్షణకు దోహదపడుతాయని ఆన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, రామకృష్ణ, ఉదయ్, విన్నర్ టీం సభ్యులు యువకులు పాల్గొన్నారు.

# బాజపా సీనియర్ నాయకుడు మృతి బాధాకరం

-ఆర్థిక సహాయం అందించిన నాయకులు

కొల్చారం ( ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 13 :

భాజపా సీనియర్ నాయకుడు పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన శ్రీశైలం మృతి చెందడం చాలా బాధాకరమని మంచి నాయకున్ని కోల్పోయామని భాజపా మండల శాఖ అధ్యక్షులు పంతులు హరీష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు . మండల పరిధిలో ని పైతర గ్రామంలో బుధవారం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీశైలం బ్రెయిన్ స్ట్రోక్ తో దురదృష్ట వషాత్తు మృతి చెందాడు.ఈ సమాచారాన్ని మండల పార్టీ అధ్యక్షుడు ఘనపూర్ పంతులు హరీష్ కు గ్రామ శాఖ నాయకులు సమాచారం ఇవ్వడంతో స్పందించి బిజెపి నాయకులు మాజీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్ మరియు నూతన మండల అధ్యక్షులు ఘనాపూర్ పంతులు హరీష్ లు 5000 రూపాయల ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందజేశారు .ఈ కార్యక్రమంలో పైతర గ్రామ శాఖ అధ్యక్షుడు కోరంపల్లి సురేష్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు పుట్టి ప్రకాష్ , బోయిని శీనివాస్ , బి నాగరాజు, కె శిస్తులింగం, కె శీను, కె వినోద్. బి. ప్రవీణ్ ,యం పున్యదాస్,కె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొల్చారం (ప్రజాజ్యోతి )



132/33 కే వి కౌడిపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్లలో శుక్రవారం నాడు ఉదయం 10 గంటలకు నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని లైన్ మెన్ సురేష్ ప్రకటనలో తెలిపారు. కౌడిపల్లి సబ్‌స్టేషన్లో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా కొల్చారం, కౌడిపల్లి మండలాలలో విద్యుత్ సరఫరా ఉండదు కనుక మండల పరిధిలోని రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ లైన్ మెన్ తెలిపారు.

# మద్దూర్, కొత్తపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎ.తిరుపతి రెడ్డి







నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13:

నారాయణపేట జిల్లా మద్దూరు కొత్తపల్లి మండలాలలో పలు అభివృద్ధి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి కాడ ఆఫీసర్ వెంకటరెడ్డి అధికారి పాల్గొని ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.దేశానికి పట్టుగొమ్మలు పల్లెలు ప్రగతిలో ముందుకెళ్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తిరుపతి రెడ్డి అన్నారు.గురువారం రోజు మద్దూర్ బాలికల పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించారు.మరియు ఎంపీడీవో కంపౌండ్ వాల్ లోపల దామగన్ పూర్ సహకార సంఘం నూతన భవనం కోసం భూమి పూజ నిర్వహించారు.అనంతరం కొత్తపల్లి మండల పరిధిలోని బూనీడు గ్రామంలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం భూమి పూజ కార్యక్రమం చేపట్టారు.అదేవిధంగా కొత్తపల్లి మండల కేంద్రంలో నూతన మండల పరిషత్ కార్యాలయానికి 8 కోట్ల 80 లక్షల రూపాయలతో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు,కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు,మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,మాజీ ఎంపీపీ విజయలక్ష్మి సంజీవ్,కాంగ్రెస్ నాయకులు వీరేష్ గౌడ్,గణప చంద్రమోహన్,సి.చంద్రప్ప,కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, రమేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదలకు వరం







-అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

-ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి

కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్,ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాలు పేదలకు వరమని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు, గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి,తిమ్మాజీపేట,తెలకపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో పాటు సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు.గత 10 సంవత్సరాలు అధికారంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేదవారికి ఇల్లు,రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని,ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిందని,వ్యవసాయం చేసే రైతులకు రైతు భరోసా ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర ప్రక్రియ ప్రభుత్వమని ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేయడానికి సిద్ధంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదని విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ప్రజా ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు,500 కే గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్,మహిళలకు ఫ్రీ బస్సు వంటి పథకాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మాజీ కౌన్సిలర్లు,తిమ్మాజీపేట,తాడూరు,తెల్కపల్లి మండ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్దే లక్ష్యంగా ముందుకు

-ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి...

గ్రామాభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు సాగుతోందని, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ కాలనీలా బలోపేతానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం ఆయన పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల్లోని వివిధ గ్రామాలలో పర్యటించారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా విడుదల అయిన సీసీ రోడ్డు నిర్మాణాలకు భూమిపుజలు చేసి పనులనుప్రారంభించారు. ముందుగా శ్రీరంగాపూర్ మండలంలోని కంబాళాపూర్ లో రెండుచోట్ల,శ్రీరంగాపూర్, వెంకటాపూర్, జానంపేట గ్రామాల్లో సీసీ రోడ్లు, పిహెచ్ సికి, నాగరాల 1వ వార్డులో వాటర్ట్యాంకుకు శంకుస్థాపనలు, భూమిపూజలు చేశారు. పెబ్బేరు మండలం కంచిరావు పల్లి బీటీ, సీసీ రోడ్లు,రంగాపూర్ లో గ్రామపంచాయతీ భవనం, బీటీ, సీసీ రోడ్లు, సుగూర్, బునియాదిపూర్, జనంపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు, బూడిదపాడ్, ఈర్లదిన్నె గ్రామాల్లో -అంగన్వాడీ భవనం, సీసీ రోడ్లు, అయ్యవారిపల్లిలో హైమాస్ట్ లైట్స్, సీసీ రోడ్ల నిర్మాణాలకుశంకుస్థాపనలు, భూమిపుజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయా గ్రామాలకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్య మాట్లాడుతూ.. గ్రామాల సర్వతోముఖాభివృద్దే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామాలలో ఇళ్లు లేని



నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం బేస్మెట్ లెవెల్ లో ఉన్న ఫొటోలను ఆన్లైన్లో అప్లోడ్ చేసిన నాలుగు, ఐదు రోజుల్లో రూ. లక్ష నిధులు వారి వారి ఖాతాలలో జమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పెబ్బేరు ఏఎంసీ ఛైర్ పర్సన్ ప్రమోదిని, వైస్ ఛైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్గౌడ్, రామచంద్రా రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, చిరంజీవి, వెంకటేష్ సాగర్, యుగంధర్ రెడ్డి, రంజిత్ కుమార్, శ్రీహరిరాజు, రాజశేఖర్, వెంకటయ్య, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ఇరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు

-మీసేవ నిర్వాహకులతో తాసిల్దార్ సమావేశం.

నర్వ మండలం ఫిబ్రవరి 13 ( ప్రజా జ్యోతి )

మీసేవ కేంద్రాల్లో వివిధ సర్వీస్ల నిమిత్తం ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ మల్లారెడ్డి అన్నారు. గురువారం నర్వ మండల పరిధిలోని 8 మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో తాసిల్దార్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్న నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియలో భాగంగా ఆన్లైన్లో రేషన్ కార్డు కరెక్షన్ కోసం కానీ,కొత్త రేషన్ కార్డు కోసం కానీ దరఖాస్తు చేసుకునే సమయంలో ప్రభుత్వం నిర్ణయించిన రుసుము ప్రకారమే తీసుకోవాలని సూచించారు. అధికంగా డబ్బులు వసూలు చేసినా,రుజువు అయినా అట్టి మీసేవ కేంద్రంపై శాఖ పరమైన చర్యలు ఉంటాయన్నారు. దళారులను నమ్మొద్దు......... ప్రజలు వివిధ పనులు,ఇతర అవసరాల నిమిత్తం దళారులను నమ్మొద్దని,సొంతంగా వారే కార్యాలయానికి వచ్చి తమ పనులను చేసుకుని వెళ్లాలని తాసిల్దార్ మల్లారెడ్డి సూచించారు.విద్యార్థులకు సంబంధించిన కులము,ఆదాయము,స్థానికము,భర్త్ సర్టిఫికెట్ తదితర సర్టిఫికెట్ల కోసమని దళారులను ఆశ్రయించకుండా సొంతంగా చేసుకోవాలన్నారు.కార్యాలయంలో ఎవరికి ఎలాంటి అవసరం ఉన్న అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.దళారులు పనులు చేయడం ద్వారా తప్పిదాలు జరుగుతున్నాయి.కాబట్టి ఎవరి పనులను వారే చేసుకుని వెళ్లాలన్నారు. దళారులు రాకుండా చూడాలి....... తాసిల్దార్



కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం దళారులను ఎవరిని అనుమతించకుండా చూడాలని తాసిల్దార్ మల్లారెడ్డి తమ సిబ్బందిని ఆదేశించారు.ఎవరి పనులకు వారే వచ్చి తమ పనులను చేసుకోవాలన్నారు. తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన వారికి ఎవరి పని వాళ్ళకి చేసి పంపించాలన్నారు.ఎవరైనా ఇతరుల పనుల నిమిత్తం వస్తే ముందుగా తన వద్దకు పంపించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్,సిబ్బంది బాలకృష్ణ,మీసేవ నిర్వాహకులు( మీసేవ కేంద్రాల నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు)మల్లన్ కోటి శంకర్,ఇతర మీసేవల నిర్వాహకులు అజయ్,రాయన్న, బాలరాజు,శ్రీనివాస్ రెడ్డి మరియు పాతర్చేడు,ఉండెకోడ్ మీసేవ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# వివాహిత అదృశ్యం

చేవెళ్ల ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):

వివాహిత అదృశ్యమైన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కృష్ణ తండ్రి జంగయ్య వయసు 30 సంవత్సరాలు వృత్తి ప్రైవేట్ జాబ్. 12వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు డ్యూటీ నుంచి మల్కాపూర్ లో ఇంటికి తిరిగి వచ్చాడు. అదే రోజు రాత్రి కుటుంబ సభ్యులు అంతా కలిసి భోజనం చేసి పడుకున్నారు. వేకువ జామున మూడు గంటలకి కృష్ణ లేచి చూడగా అతని భార్య అయిన పల్లవి వయసు 21 సంవత్సరాలు కనిపించలేదు. చుట్టుపక్కల వెతికిన బంధువులకి ఫోన్ చేసిన ఆచూకీ లభించలేదు. గురువారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పోలీసు వారు మహిళ మిస్సింగ్ కేసు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## గృహప్రవేశానికి హాజరైన ప్రముఖులు

-అతిథులను సన్మానించిన బుర్ర మురళి గౌడ్



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13:

శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర మురళి గౌడ్ నూతన గృహప్రవేశానికి పలువురు,ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు హాజరు కావడం జరిగింది.గురువారంనాడు జరిగిన నూతన గృహప్రవేశం పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం బుర్ర మురళి గౌడ్,అతిథులను సన్మానించి సహ పంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గృహప్రవేశానికి హాజరైన అతిథులు మురళి గౌడ్,కు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.గృహప్రవేశానికి హాజరైన వారిలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయ గౌడ్,జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్ష్మీకాంతరావు,శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా,మురళి గౌడ్ తల్లిదండ్రులు బుర్ర వెంకటేష్ గౌడ్,విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు,నాయకులు



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13:

శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన మీయ్యడి వెంకటేష్ స్వరూప,దంపతులకు కుమార్తె భార్గవి వివాహం మండల పరిధిలోని దొంతి ఫంక్షన్ హాల్ లో గురువారం నాడు వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో నూతన వధూవరులైన కమలయ్య గారి సురేష్, భార్గవి దంపతులను వివాహానికి వచ్చిన వారందరూ ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలపడం జరిగింది.వివాహ వేడుకలకు హాజరైన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,మండల పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా,నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,వారాల గణేష్,కమలయ్య గారి వెంకటేష్,బిస్కుందు అంజయ్య,బిజిలిపురం సత్తయ్య,వజ్జా శ్రీనివాస్,ఇసు గారి అరుణ్.వంజరి నాగభూషణం. షేక్ అలీ.ఈసారపు రాజుగౌడ్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,సోను,లస్కర్ ఆంజనేయులు,బి ఆర్ఎస్ పార్టీ నాయకులు.పి.త్రినేష్ గౌడ్,వంజరి కొండల్,న్యాయవాది జి. శ్రీనివాస్ గౌడ్, గడ్డమీద కృష్ణ,ఉషగౌని శంకర్ గౌడ్,సీనియర్ జర్నలిస్టు ఇసుగారి మల్లేష్,తదితరులు ఉన్నారు.

# సిఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా బాలాజీనగర్ లో 2.5 ఎకరాలలో ఫ్రీడం పార్క్ అభివృద్ధికి కృషి

-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫ్రీడం ఆయిల్ కంపెనీ ఎండి ప్రదీప్ చౌదరి ను కలిసి వారిని శాలువాతో సత్కరించారు. గతంలో తనకు ఇచ్చిన మద్దతు సిఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా చాలా అభివృద్ధి పనులు చేస్తున్నారని బాలాజీనగర్ లో సుమారు 2.5 ఎకరాలలో ఫ్రీడం పార్క్ ను అభివృద్ధి చేసారని తెలిపారు. రెయిన్బోవిస్టా పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో స్కూలు ఏర్పాటు చేయవలసిందిగా వారిని కోరారు. ఈ మేరకు వారు సానుకూలంగా స్పందిస్తూ కూకట్ పల్లి నియోజకవర్గంలో అభివృద్ధిలో మేము కూడా భాగస్వామ్యం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మార్కెటింగ్ చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా దారెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు

-శుభాకాంక్షలు తెలియజేసిన మొయినాబాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు



మొయినాబాద్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)



మొయినాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దారెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు ,మొయినాబాద్ గ్రామం బిఆర్ఎస్ నాయకులు సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రావుఫ్, ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల్ యూత్ అధ్యక్షులు పూసల పరమేష్ మొయినాబాద్ గ్రామ అధ్యక్షుడు అల్లు భాయ్ ,మాజీ కోఆప్షన్ నెంబర్ బిలాల్ గుణుకుర్తి దర్శన్ ,షాబాద్ ప్రవీ ణ్ ,సందీప్, రాజ్ కుమార్, ఆమెర్ ,షరీఫ్, అంజాత్, ఖయ్యూం, రవిపాల్ దేవిడ్, అసిఫ్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఉదండాపూర్ పరిహారంలో పంపిణీలో భారీ అక్రమాలు..





-అక్రమార్కుల ఖాతాల్లోకి మళ్లిన కోట్ల రుపాయలు
-బీఆర్ఎస్ నేతలు సర్వే ఎందుకు వద్దంటున్నారు
-స్వార్థంతోనే సర్వే ను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ నేతలు
-ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే సహించేది లేదు
-జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల : ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) ఉదండాపూర్ రిజ్వాయర్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు భూ పరిహారం చెల్లింపులోనూ, పునరావాసం ప్యాకేజీ ఇవ్వడంలోనూ జరిగిన అక్రమాలపై అధికారులు మరోసారి పునర్విచారణ జరిపించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేసారు. బీఆర్ఎస్ నేతలు తాము చేసిన అక్రమాలు బయటపడతాయన్న భయంతోనే ఉదండాపూర్ లో సర్వే జరగకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. తమ స్వలాభం కోసం ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఉదండాపూర్ కు చెందిన పలువురు నిర్వాసితులు గురువారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని కలిసి భూ పరిహారం పంపిణీలో జరిగిన అక్రమాలపై ఫిర్యాదు చేసారు. ఈ విషయంగా అధికారులు కలిసి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రయోజనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. నిర్వాసితులు ఈ అక్రమాలకు సంబంధించిన పలు ఆధారాలను కూడా చూపించడంతో ఈ విషయంగా అనిరుధ్ రెడ్డి స్పందించారు. ఉదండాపూర్ రిజర్వాయర్ లో ముంపునకు గురయ్యే భూములకు పరిహారం చెల్లించడంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని చెప్పారు. భూమి ఒకరిది అయితే దానికి సంబంధించిన పరిహారం ఇంకొకరి ఖాతాల్లోకి జమ చేసారని ఈ కారణంగా నిజమైన బాధితులు పరిహారం కోసం ఇప్పటికీ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ధరణిలో పేర్లు, పట్టా పాసుపుస్తకాలు ఒకరి పేరిట ఉంటే దానికి సంబంధించిన పరిహారాలు ఇంకొకరి పేరిట జమ చేసారన్నారు. భూమి ఒకరిదైతే పరిహారాలు ఇంకొకరి చెల్లించిన సంఘటనలు అనేకం జరిగాయని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ గైరాన్ భూములను కూడా పట్టా భూములుగా చూపించి పరిహారాలు దండుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఈ విధంగా కోట్లాదిరుపాయల ప్రభుత్వ సొమ్మును దిగమింగారని ఆరోపించారు. గైరాన్ భూములకు చెందిన పరిహారాలు బీఆర్ఎస్ నేతల ఖాతాల్లోకి జమ చేసారని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులతో పాటుగా అప్పట్లో ఉన్న ఎమ్మార్వో, ఆర్ఐ కూడా అక్రమార్కులకు సహకరించి ప్రభుత్వ సొమ్మును దోచిపెట్టారని అనిరుధ్ రెడ్డి దుయ్యబట్టారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించి తాండాలు, వల్లూరు గ్రామాల్లో సర్వే పూర్తి కాగా ప్రస్తుతం ఉదండాపూర్ లో ఈ సర్వే జరగకుండా బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఉదండాపూర్ లో బినామీ వ్యక్తుల పేర్లు చేర్చి ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టాలని బీఆర్ఎస్ నాయకులు చేసిన కుట్రలు బయటపడతాయనే ఉద్దేశ్యంతోనే విచారణ జరగకుండా అడ్డుకుంటున్నారని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. ఉదండాపూర్ పరిహారం పంపిణీలో జరిగిన అక్రమాలను గురించి తాను అసెంబ్లీలో కూడా లేవనెత్తుతానని వెల్లడించారు. పునరావాసం ప్యాకేజీకి సంబంధించి పరిహారం పెంపు కోసం తాను కృషి చేస్తున్నానని చెప్పారు. అయితే బీఆర్ఎస్ నేతలు ఈ విషయాన్ని కప్పిపుచ్చి ప్రాజెక్టు పనులను అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉదండాపూర్ భూ పరిహారం పంపిణీలోజరిగిన అక్రమాలపై తక్షణం పునర్విచారణ చేయాలని డిమాండ్ చేసారు. ఈ అక్రమాలకు ఊతమిచ్చిన అప్పటి ఎమ్మార్వో, ఆర్ఐల పాత్రపై కూడా విచారణ చేయాలని కోరారు. ఈ అక్రమాలకు పాల్పడింది ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోవాలని, నిజమైన బాధితులకు న్యాయం చేయాలని అనిరుధ్ రెడ్డి అధికారులను కోరారు.

# ఖురాన్ కంఠస్థం పూర్తి చేసిన విద్యార్థు లకు తలపాగ కట్టి

-సర్టిఫికెట్లు అందజేసిన మత పెద్దలు



జహీరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా పట్టణ పుర పాలక సంఘ పరిధిలో గల గురువారం నాడు నిర్వహించిన పవిత్ర ఖురాన్ కంఠస్థం పూర్తి చేయడానికి, తలపాగా కట్టడానికి, వస్త్రాన్ని ఇవ్వడానికి సర్టిఫికెట్లు పంపిణీ చేయడానికి జహీరాబాద్‌లో ఒక సమావేశం నిర్వహించారు. జహీరాబాద్ మద్రాసా అక్బర్- ఉల్- ఉలూమ్ కరీం కాలనీ జహీరాబాద్ సదర్ మద్రాసా హజ్రత్ సయ్యద్ మన్జూర్ హుస్సేన్ న్యాయ కత్వంలో పవిత్ర ఖురాన్ యొక్క జ్ఞాపకాన్ని పూర్తి చేయడానికి ఒక బహిరంగ సమావేశాన్ని నిర్వహించారు. ఉల్లాం కమర్ చతుర్వేది ఎడ్యుకేషన్ అకాడమీ బీహార్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. పవిత్ర ఖురాన్, తలపాగాను కట్టివేసి, దారుల్ ఉలూమ్ అన్వర్ ఖదిర్ యొక్క ధృవీకరణ పత్రాలను పవిత్ర ఖురాన్ యొక్క జ్ఞాపకం. సుభనాహు వా తాలా ఇది ఉత్తమమైనది అత్యున్నత మైనది. ఈ పదంతో సంబంధం ఉన్న వారికి ఇహలోకంలో పరలోకంలో విజయం, ఉన్నతి ఉన్నతి లభిస్తుంది. ఈ పవిత్ర వాక్కును సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అల్లాహ్ దూత సయ్యిదీనా ముహమ్మద్ (?) కు వెల్లడించాడు. ఇది అల్లాహ్ స్వయంగా రక్షించే బాధ్యతను తీసుకున్న పవిత్ర పదం. ముస్లిం, ఖురాన్ యొక్క ధర్మం, ఖురాన్ సంరక్షకుల హోదా హోదా, అబు అబ్దుల్లా సలేం ఖమర్ చతుర్వేది మాట్లాడుతూ, వారు అల్లాహ్ యొక్క ఆదేశాలను ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) బోధనలను ఖచ్చితంగా పాటించాలని మరియు ప్రార్థనలను పాటించడంతో పాటు తరచుగా పవిత్ర ఖురాన్ పఠించడం అలవాటు చేసుకోవాలని అన్నారు. పవిత్ర ఖురాన్ సహచరులు ఖురాన్ పఠనానికి కట్టుబడి ఉన్నారు. ఈ విద్యార్థులలో, సింధ్ మరియు బి ఏ ఆర్ ఎస్. మొహల్లా గర్వి అధ్యక్షుడు ఆరిఫ్ఘోరి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా, సయ్యద్ మసూద్ హుస్సేన్, సయ్యద్ అబిద్ హుస్సేన్, సయ్యద్ జాఫర్ పప్పు, ఆరిఫ్ ఘోరి, ముహమ్మద్ అఫ్సర్ అహ్మద్ అలీమ్ మఖ్దూమ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలలో స్టేజ్ (2) అధికారి పాత్ర కీలకం



-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్( ప్రజాజ్యోతి ),13 ఫిబ్రవరి-20

గ్రామపంచా యతీ ఎన్నికల నిర్వహణలో స్టేజ్ -02 అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు .గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జడ్పిటిసి ఎంపిటిసి,సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి.స్టేజ్-02 రిటర్నింగ్ ఆఫీసర్స్ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని గ్రామ పంచాయతీ ఎన్నికలలో స్టేజ్ -02 అధికారులు కీలకంగా వ్యవహరించాలని ఈయనే కౌంటింగ్ చేసి ఫలితాలు ప్రకటించే అధికారిగా ఉంటారన్నారు.. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు కౌంటింగ్ రోజు నిబద్ధతతో పని చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించుకోవాలని,పోలింగ్ కేంద్రాలను పరిశీలించుకుని మౌలిక వసతులు సరిగా ఉన్నాయా లేదా లేకపోతే సంబంధిత ఎంపీడీవో దృష్టికి తీసుకుని వెళ్లి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు. రెండో రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లతో విధులు నిర్వహించే వారితో వెళ్లి పోలింగ్ కేంద్రాల్లో ఉండి మరుసటి రోజు ఎన్నికల నిర్వహించుకుని వార్డ్ వైజ్ , కౌంటింగ్, సర్పంచ్ కౌంటింగ్ చేసి ఉపసర్పంచిని ఎన్నిక చేసుకోవాల్సి ఉంటుంది అన్నారు, ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ వార్డ్ మెంబర్స్, సర్పంచ్ ఎంపికలో ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా పక్కా ప్రణాళికతో వ్యవహ రించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, విద్యాశాఖ అధికారి రాధా కిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి,సంబంధిత స్టేజ్-02అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఏడుపాయల జాతరలో పార్కింగ్ నిర్వహణకు పక్కా ప్రణాళిక





-భక్తులకు అసౌకర్యం కలకుండా ప్రత్యేక చర్యలు

-సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )13 ఫిబ్రవరి-2025,

ఏడుపాయల జాతరలో పార్కింగ్ నిర్వహణ పక్కా ప్రణాళికతో జరగాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పార్కింగ్ ప్రణాళికపై సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్, దేవాదాయ, పోలీస్, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సమీక్షించారు. ఈ సందర్భంగా జాతరలో పార్కింగ్ ఏర్పాట్ల ప్రణాళికపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. ముఖ్యంగా జాతర నిర్వహణ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా మూడు రోజులు పార్కింగ్ నిర్వహణ పకడ్బందీగా జాతర చర్యలు చేపడుతున్నామన్నారు. జాతరలో సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయడానికి గ్రామపంచాయతీ ద్వారా. చర్యలు తీసుకుంటున్నా మన్నారు . క్షేత్రస్థాయిలో ఏడుపాయల జాతర నిర్వహణ ప్రదేశాలను అధికారులు పరిశీలించుకుని లోటు పాట్లనుసవరించుకొని , పగడ్బందీగా జాతర నిర్వహించాలన్నారు. అనంతరం వనదుర్గ అమ్మవారి జాతర నిర్వహణ వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఏడుపాయల టెంపుల్ కార్యనిర్వాహ ణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సంబంధిత పోలీస్, దేవాదాయ , పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాల జాబితాపై నాయకులతో సమావేశం



యాచారం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):

రాజకీయ పార్టీల నాయకులతో గురువారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ, జెడ్పీటిసి - 2025 రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా నిమిత్తమై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షించారు. త్వరలో జరగనున్న ఎన్నికల నిర్వహణకు క్షేత్ర స్థాయిలో అన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద మెరుగైన అన్ని వసతులు ఇప్పటికే పరిశీలించామని ఎంపిడిఓ పేర్కొన్నారు. ఎన్నికలెప్పుడైనా ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఓటర్లంతా సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, సూపరింటెండెంట్ శైలజ, ఎపిఓ లింగయ్య, నాయకులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతికి అధికారిక సెలవు ప్రకటించాలి

-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ విజ్ఞప్తి



ముషీరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :

ఈనెల 15న బంజారా(లంబాడీల) ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారిక సెలవు ప్రకటించాలని కోరుతూ గురువారం రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్లు లంబాడీల(బంజారా) ఐక్యవేదిక(లైవ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇందుకు సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క సంత్ శ్రీ సేవాలాల్ జయంతి సెలవు గూర్చి సమన్వయం చేయాలని పక్కనే ఉన్న అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర ఉద్యోగుల విభాగం నాయకులు బోడ భద్రు నాయక్, రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ గుగులోత్, ఉద్యోగ విభాగం రాష్ట్ర కన్వీనర్ రాందాస్ నాయక్, రాష్ట్ర ఆర్గనైజర్ కన్వీనర్ గుగులోత్ ప్రవీణ్ నాయక్, రాష్ట్ర యూత్ వింగ్ ధనావత్ నవీన్ గారు, క్రిష్ణ రాథోడ్, కైలాష్ నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

# మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం వహించవద్దు

**– ఎంపీడీఓ నరేందర్ రెడ్డి**




**యాచారం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**

ఎండల తీవ్రత మరింత ఎక్కువ అవుతుండడంతో మొక్కల పెంపకం పట్ల మరిన్ని జాగ్రత్తలు వహించాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మొండిగౌరెల్లి, చింతపట్ల, యాచారం గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. నర్సరీల్లో మొక్కల ఎదుగుదలను క్షేత్ర సహాయకుల్ని అడిగి తెలుసుకున్నారు. నర్సరీల్లో మొక్కల పెంపకానికి పాలిథిన్ కవర్లలో మట్టిని నింపే ప్రక్రియను పూర్తిచేయాలని తద్వారా ఎంచుకున్న లక్ష్యం కంటే మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలన్నారు. నర్సరీల్లో ఏ ఒక్క మొక్క ఎండిపోవడానికి వీలులేదని మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం వహించ వద్దని సూచించారు. వేసవి దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా ఏపుగా పెరిగేలా రోజు మూడు పూటలా మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పెట్టాలని సూచించారు. ఆయా పంచాయతీల కార్యదర్శులు ఎంపీడీవో వెంటనున్నారు.

# భారత్ కన్సంప్షన్ ఫండ్ ను ప్రారంభించిన ఐటిఐ ఏఎంసి

**ఘట్కేసర్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :**

ఐటీఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్(ఐటీఐ ఏఎంసీ) ఐటీఐ భారత్ కన్సంప్షన్ ఫండ్‌ను ప్రారంభించినట్లు ఐటిఐ ఏఎంసి ఫండ్ మేనేజర్ రోహన్ కోర్డే గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఇది వినియోగ ఇతివృత్తాన్ని అనుసరించే ఓపెన్-ఎండ్ థీమాటిక్ ఫండ్, ఈ పథకం ప్రధానంగా వినియోగం, వినియోగ సంబంధిత కార్యకలాపాలు లేదా అనుబంధ రంగాలలో నిమగ్నమైన కంపెనీల ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టేదని, పథకం ఈనెల 20న ముగుస్తుందన్నారు. దేశీయ వినియోగానికి దారితీసిన డిమాండ్ నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రయోజనం పొందే అవకాశం ఉన్న కంపెనీలలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలిక మూలధన వృద్ధిని అందించడమే ఐటీఐ భారత్ కన్జంప్షన్ ఫండ్ లక్ష్యం అన్నారు. పెరుగుతున్న ఆదాయాలు, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ప్రవర్తనా విధానాలు, అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో వేగవంతమైన వృద్ధి ద్వారా వినియోగ స్థలం ఒక బలమైన పెట్టుబడి అవకాశాన్ని అందిస్తుందన్నారు. ఆర్థిక వ్యవస్థలు కోలుకుని, ఖర్చు విధానాలు ప్రీమియం వినూత్న ఉత్పత్తుల వైపు మారినప్పుడు ఈ రంగం స్థిరమైన వృద్ధికి సిద్ధంగా ఉంటుందన్నారు. వినియోగ-ఆధారిత నిధిలో పెట్టుబడి పెట్టడం వలన పెట్టుబడిదారులు ఈ దీర్ఘకాలిక నిర్మాణాత్మక ధోరణులను ఉపయోగించుకోవచ్చన్నారు. ఐటీఐ భారత్ కన్స్యూమ్షన్ ఫండ్, వినియోగ రంగంలో స్థిరపడిన, విస్తరించదగిన, అభివృద్ధి చెందుతున్న వ్యాపారాల మిశ్రమంలో పెట్టుబడి పెట్టడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ ఫండ్ బహుళ తరాల పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటుందన్నారు. వినియోగ స్థలంలో వివిధ రంగాలను విస్తరించి ఉన్న వైవిధ్య భరితమైన పోర్ట్‌ఫోలియో కోసం చూస్తుందన్నారు. ఈ పోర్ట్‌ఫోలియోను టాప్-డౌన్, బాటమ్-అప్ విధానాల కలయిక ద్వారా సృష్టించబడిందన్నారు. ఇది మార్కెట్ క్యాప్ అజ్ఞేయ వాదంగా మారుతుందని తెలిపారు.

# సరోజిని నాయుడు జయంత్సవము దినోత్సవము ఘనంగా నిర్వహించిన

**–తాడి బోయిన రామస్వామి**

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**






శేరిలింగంపల్లి నియోజకవర్గం లని కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లో గల ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు సరోజినీ నాయుడు జయంతోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటాన్ని పుష్పాంజలితో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. బసవలింగం అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్య గుండిమెడ నాగరాజుగారు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సరోజినీ నాయుడు నైటింగేల్ ఆఫ్ ఇండియా'బి గా, స్వతంత్ర సమరయోధురాలుగా, కవయిత్రిగా, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా ప్రసిద్ధ చెందారు.అని అన్నారు.ఈమె 1879 ఫిబ్రవరి 13న హైదరాబాదులో జన్మించారు. వీరి తండ్రి డాక్టర్ అఘోరానాథ్ చటోపాధ్యాయ, తల్లి వరదా సుందరిదేవి. చటోపాధ్యాయ గారు హైదరాబాదు కళాశాల నేటి నిజాం కళాశాల కి మొట్టమొదటి ప్రిన్సిపాల్ గా పనిచేసారు.ఈయన బహు భాషా కోవిదుడు.వీరు ఎడిన్బరో విశ్వవిద్యాలయం లండను లో డాక్టరేట్ పట్టాను పొందడం జరిగింది. తల్లి వరదా సుందరి దేవి రచయిత్రి.సరోజిని నాయుడు యొక్క తల్లిదండ్రులు విద్యాధికులు అవ్వడం వలన ఆమెకు చిన్నతనం నుండే కార్యదీక్ష, పట్టుదల,విద్యపై అమితమైన సదభిప్రాయం ఏర్పడింది.ఈమె చురుకైన, తెలివైన విద్యార్థిని.చిన్నతనం నుండి ఆంగ్ల భాషపై మక్కువ చూపి తన పదకొండవ యేట నుండే ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడుతూ ఉండేది. ఆ వయసులోనే ఇంగ్లీషులో రచనలు కూడా ఆరంభించింది. ఆమె 12వ యేట మద్రాసులో మెట్రిక్యులేషన్ లో చేరి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణురాలైంది. ఆమె ఆంగ్లంలో అనేక రచనలు చేసింది. ఆమె యొక్క ప్రతిభా పాటవాలను గుర్తించిన నిజాం నవాబు ఆవిడకు విదేశాలలో ఉన్నత చదువులు అభ్యసించేందుకు స్కాలర్షిప్ ఇచ్చి ప్రోత్సహించారు. తన ఉన్నత విద్య పూర్తి చేసి 1898లో స్వదేశానికి తిరిగివచ్చి ముత్యాల గోవిందరాజులు నాయుడు ని కులాంతర వివాహము చేసికొని భారతీయ మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచింది. ఎన్ని విమర్శలు లెక్క చేయలేదు. వీరికి నలుగురు సంతానము. ఈవిడ మహిళాభివృద్ధికి, మహిళా సాధికారతకు ఎనలేని కృషి చేశారు. మహిళలకి విద్య యొక్క అవసరాన్ని గుర్తించి వారిలో చైతన్యం తీసుకురావడానికి దేశమంతట పర్యటించారు. ఆవిడ దక్షిణాఫ్రికాలో భారతీయులు అనుభవిస్తున్న దుర్భర బానిసత్వాన్ని అర్థం చేసుకొని అక్కడ వారి హక్కుల కోసం పోరాడేందుకు దక్షిణాఫ్రికా వెళ్ళి ఎంతో సేవలు చేసింది. 1925లో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశములకు అధ్యక్షురాలైంది. పీడిత ప్రజల విమోచనానికి జాతి, మత, కుల విభేదాలు ఇనుప సంకెళ్ళని, భారతీయులందరూ ఒకటేనని, స్త్రీ, పురుష భేదము లేకుండా త్యాగం చేస్తే గాని జాతి బానిసత్వం నుండి విమోచన పొందదని, అవసరమైతే ప్రాణత్యాగాలకైనా వెనుకాడవద్దని, బానిస భావంతో తరతరాలు మ్రగ్గిపోతూ బ్రతికేకంటే త్యాగంతో ఒక తరం అంతరించి, భావి తరాలవారికి స్వేచ్ఛను ప్రసాదించడం జాతీయ కాంగ్రెస్ లక్ష్యమని మహోపన్యాసమిచ్చి లక్షలాది ప్రజలను స్వాతంత్ర్య పిపాసులుగా తయారు చేసింది.కెనడా, అమెరికా,తూర్పు ఆఫ్రికా మొదలగు దేశాలలో పర్యటించి మన స్వాతంత్ర్య అవసరాన్ని వారికి వివరించడం జరిగింది. మహాత్మా గాంధీజీ అరెస్టు తరువాత స్వాతంత్రోద్యమాన్ని ముందుకు నడిపించింది. క్విట్ ఇండియా ఉద్యమం సమయంలో కారాగార శిక్షను నవ్వుతూ అనుభవించింది. వారు నివసించిన ఇల్లు గోల్డెన్ త్రెషోల్డ్ ను హైదరాబాదు విశ్వవిద్యాలయము ఉపయోగార్థం విరాళంగా అందించడం జరిగింది.స్వాతంత్ర్యానంతరం ఆమె దేశానికి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఉత్తరప్రదేశ్ గవర్నర్ గా నియమించింది. ఆవిడ గౌరవార్థం సికింద్రాబాదులోని ఒక మార్గానికి అలాగే మెహెదీపట్నంలో గల ప్రభుత్వ నేత్ర వైద్యశాలకు ఆవిడ పేరు పెట్టడం జరిగింది. మన రాష్ట్ర ప్రభుత్వం అవిడ గౌరవార్థం సరోజినీ నాయుడు జన్మదినమైన ఫిబ్రవరి 13ను బిఆంగ్ల భాషా దినోత్సవము గా ప్రకటించి 2025 సంవత్సరము నుండి అమలు చేయుచున్నారు.అని అన్నారు. తనే దేశం, దేశమే తనుగా భావించి దేశసేవ చేసిన అభేద భావాలమూర్తి.రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, సాహిత్య రంగాలలో రకరకాలుగా సేవలు చేసి మానవసేవ చేయదలుచుకున్న వారికి మార్గాలు అనేకం అని నిరూపించిన మహిమాన్వితురాలు.జీవితమంతా మానవసేవకు, దేశ సేవకుడైన జీవితాన్ని అంకితం చేసి తన డెబ్భైయ్యవ యేట 1949 మార్చి 2న లక్నోలో ప్రశాంతంగా కన్నుమూశారు.వారి కుమార్తె శ్రీమతి పద్మజా నాయుడుగారు కూడా వెస్ట్ బెంగాల్ గవర్నర్ గా పనిచేయడం జరిగింది.

# హైదరాబాద్ లోని కేఎల్ యూనివర్సిటీ లో మాస్టర్ క్లాస్ సెమినార్ నిర్వహణ.

**ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):**



హైదరాబాద్ అజీజ్ నగర్ లోని KL విశ్వవిద్యాలయం లో గురువారం "మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ సాధించడం ఎలా– UPSCమాస్టర్ క్లాస్" అనే అంశం పైన సెమినార్‌ను విజయవంతంగా నిర్వహించారు .హైదరాబాద్‌లోని 21st సెంచరీ IAS అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ విద్యార్థులతో మాట్లాడుతూ.."మీరు సమాజం పట్ల అంకితభావం మరియు ఇష్టం తో పనిచేసినప్పుడుబీ ప్రకృతి కూడా మీ మంచి పనికి మద్దతు ఇస్తుందని, UPSCలో అర్హత సాధించడం ద్వారా సమాజానికి మంచి చేయడం సాధ్యమవుతుంది" అని ఆయన అన్నారు.తన వ్యక్తిగత నిధులు మరియు ప్రజా సహకారాలను ఉపయోగించి మణిపూర్‌లోని మారుమూల ప్రాంతంలో 100 కిలోమీటర్ల రహదారి నిర్మించిన "మిరాకిల్ మ్యాన్"గా ప్రసిద్ధి చెందిన శ్రీ ఆర్మ్‌స్ట్రాంగ్ పేమ్, IAS యొక్క స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని ఉదాహరణగా చెబుతూ కృష్ణ ప్రదీప్ ప్రతి విద్యార్థి ఆయనలా ఆలోచించాలి అన్నారు.21st సెంచరీ IAS అకాడమీ చీఫ్ మెంటర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ డిగ్రీతో పాటు UPSC కోసం ఎలా ప్రిపేర్ కావాలి , దీని ఎలా బాలన్స్ చేసుకోవాలో విద్యార్థులకు చెప్పారు ఉన్నత విద్యాసంస్థల విద్యార్థులు మాత్రమే UPSCలో విజయం సాధిస్తారనే అపోహను ఆయన తోసిపుచ్చారు. క్రమశిక్షణా తో చదివితే ఎవరికైనా సివిల్స్ సాధించడం తేలిక అని అన్నారు .ఈ సదస్సు లో , 21 సెంచరీ అకాడమీ రచించిన పుస్తకాలను ఆవిష్కరించి విశ్వవిద్యాలయ లైబ్రరీలో అందుబాటులో ఉంచారు.మూడవ సంవత్సరం విద్యార్థులు ప్రవళిక మరియు షహ్నా విద్యార్థులకు స్వాగతం పలికారు .స్టూడెంట్ ప్రోగ్రెషన్ అండ్ ట్రైనింగ్ అసోసియేట్ డీన్ డాక్టర్ బి. రవి, స్టూడెంట్ ప్రోగ్రెషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోఆర్డినేటర్ డాక్టర్ సుభ్రాంగినీ దాస్, వింగ్స్ మీడియా మరియు G-5 మీడియా నుండి శ్రీ గిరి ప్రకాష్ మరియు శ్రీ గణేష్ పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ స్వామికి బంగారు, వెండి ఆభరణాలు ఎండోమెంట్ అధికారుల సమక్షంలో అందజేత







**-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో గురువారం కూకట్ పల్లి స్థానికులు, దాతలు ఇచ్చిన బంగారం, వెండి (బంగారు కీరిటాలు) ఆభరణాలు వస్తువులు అందరి సమక్షంలో ఎండోమెంట్ కమిటీ వారికి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు అప్పగించారు. ఈ సందర్భంగా సుమారుగా 637 గ్రాములు బంగారం, సుమారు 500 గ్రాములు వెండి వస్తువులు అప్పగించించారు. ఈ నేపథ్యంలో వాటిని ప్రతి పండుగలకు స్వామి వారికి అలంకరించటం జరుగుతుందని అలాగే రామాలయం పక్కన ఉన్న స్థలం యజమానులతో మాట్లాడి వాటికి సంబంధించి బ్రాహ్మణులకు నివాస యోగ్యం కొరకు, వంటశాలగా ఉపయోగించడం కొరకు ఆలోచన చేస్తున్నామని తెలిపారు. అలాగే 20 అడుగుల హనుమంతుడి విగ్రహం ఏర్పాటు చేయటానికి శిల్పులు సింపుల్ నుండి డ్రాయింగ్స్ తెప్పించడం జరిగిందని, ఇప్పటికే రామాలయానికి దాతలు ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి పండుగలు వచ్చే భక్తులకు సౌకర్యాలు అన్నీ కల్పించాలని మొదటగా వచ్చిన వారికి పూజలు జరిపించాలని వారికి ఎటువంటి ఇబ్బందులకు తలెత్తకుండా చూడాలని ఈవో సూచించారు. రామాలయం అందరిదీ కాబట్టి అందరికీ సమానంగా పూజలు జరిపించాలని, రామాలయంలో ఇంతక ముందు కన్నా ఆదాయం పెరిగిందని, కాబట్టి శ్రీరామనవమి ఇతర పర్వదినాలలో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి ఎక్కువ నిధులు వచ్చేటట్టుగా ప్రయత్నించాలని ఈఓ తెలిపారు. ప్రతిరోజు భక్తులకు ప్రసాదం అందించాలని సూచించారు. సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, తులసీరామ్, సూర్యరావు, దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి క్షమించరాని నేరం





**-బాలాజీ టెంపుల్ అర్చకులు రంగరాజన్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం గౌడ సంఘం నాయకులు**

**మొయినాబాద్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ గారిని పెద్ద సంఖ్యలో గౌడ సంఘం నాయకులు పరామర్శించడం జరిగింది, చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు రంగరాజన్ పై రామరాజ్యం సైన్యం పేరుతో దాడులకు పాల్పడడం క్షమించరాన్ని నేరమని మొయినాబాద్ మండల సంఘం సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగరాజన్ పై దాడికి పాల్పడ్డ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు చిలుకూరు బాలాజీ ఆలయాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రెనట్ల మల్లేష్ గౌడ్ గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సిద్దెంతి నరసింహా గౌడ్ మొయినాబాద్ మండలం గౌడ సంఘం అధ్యక్షులు బసవపురం ఆంజనేయులు గౌడ్,చిలుకూరు అధ్యక్షులు సిద్దెంతిశభాష్ గౌడ్ చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు రంగరాజన్ నుపరామర్శించారు. ఈ సందర్భంగా రంగరాజన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. రామరాజ్యం సైన్యం పేరుతో దుండగులు చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు రంగరాజన్ పై దాడికి పాల్పడడం క్షమించరాని నేరం అన్నారు. ప్రభుత్వం దోషులను తక్షణమే అరెస్టు చేసి చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా భవిష్యత్తులో ఆలయాలపై ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు సూచించారు పాల్గొన్న వారిలో సురంగల్ అశోక్ గౌడ్ ,,ఎనకపల్లి సత్యనారాయణ గౌడ్, సురేష్ గౌడ్, అండపురం కృష్ణ గౌడ్, చిన్న మంగళారం విష్ణు గౌడ్, రెడ్డిపల్లి సర్పంచ్ కరుణాకర్ గౌడ్, హిమాయత్ నగర్ రాజు గౌడ్, అజిత్ నగర్ నరేందర్ గౌడ్, నాగిరెడ్డి గూడ అశోక్ గౌడ్, శ్రీరామగర్ పెద్ద మల్లేష్ గౌడ్, తోల్కట్ట మల్లేష్ గౌడ్, చాకలి గూడెం వెంకటేష్ గౌడ్, స్టేట్ యువజన విభాగ అధ్యక్షులు కౌకుంట్ల మల్లేష్ గౌడ్, పెద్ద సంఖ్యలో గౌడ సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.

# స్వాములమంటూ, దొంగతనాలకు పాల్పడుతున్న నకిలీ స్వాములు.

**ప్రజా జ్యోతి ప్రతినిధి, బాన్సువాడ ఫిబ్రవరి 13.**



కామారెడ్డి జిల్లా, నిజాంబాద్ జిల్లా పరిసర ప్రాంతాల్లో కొంతమంది హనుమాన్ స్వాములుగా అవతరించి మహారాష్ట్ర బైకులపై తిరుగుతూ మేము స్వాములం బిక్ష పెడుతున్నాం, డబ్బులు ఇవ్వండి అని , హిందూ దేవాలయాల సాంప్రదాయాలను దెబ్బతీస్తున్నారు. కొద్ది రోజుల క్రితం గాంధారి మండలం లో అనుమానాస్పదంగా తిరుగుతూ పైన చూప బడిన వ్యక్తి , అతనితోపాటు బీర్కూర్ మండలం మిర్జాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి ఇద్దరు కలిసి ఆయా గ్రామాలలో సంచరిస్తూ మేము స్వాములమంటూ కొంతమంది దగ్గర డబ్బులు వసూలు చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. వీరు అనుమానాస్పదంగా కనబడడంతో బజరంగ్దళ్ కార్యకర్తలు వీరిని పట్టుకొని మీ ఆధార్ కార్డు చూపెట్టమని అడగగా వారు అక్కడి నుంచి జంప్ అయ్యారు. వీరు పగలు భిక్షాటన చేస్తూ రాత్రుళ్ళు దొంగతనాలకు పాల్పడుతున్నారని బజరంగ్ దళ్ కార్యకర్తలు వీరిని నమ్మొద్దని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇకపై ఇలాంటి వారు హిందూ దేవాలయాల పేర్లు కానీ స్వాముల పేర్లు గాని అగౌరవ పరిచే విధంగా వ్యవహారించినట్లయితే వారి పట్ల కఠినంగా ముందుకు వెళ్తామని బజరంగ్దళ్ కార్యకర్తలు హెచ్చరించారు.ఁ

# రాజంపేటలో ఫర్టిలైజర్ షాపుల పరిశీలన

**-మండల వ్యవసాయ అధికారి శృతి హెచ్చరికలు**




**రాజంపేట ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలోని వివిధ ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి శృతి పరిశీలించారు. ఈ పరిశీలన సమయంలో, ఆమె షాపు యజమానులకు రైతులకు అమ్ముతున్న మందుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలని మరియు ప్రతి రైతుకు కచ్చితంగా రసీదులు ఇవ్వాలని స్పష్టంగా తెలిపారు. గడువు ముగిసిన మందులను రైతులకు అమ్మకం చేస్తే, అటువంటి దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని ఆమె హెచ్చరించారు. ఈ చర్యల ద్వారా రైతుల భద్రత మరియు వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతను నిర్ధారించడం లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఈ పరిశీలన ద్వారా, రైతులకు నాణ్యమైన మరియు గడువు లోపలి మందులు అందించడం మరియు వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతను నిర్ధారించడం లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఈ విధంగా, రైతుల హక్కులను కాపాడేందుకు మరియు వ్యవసాయ రంగంలో నిబంధనలను పాటించేందుకు మండల వ్యవసాయ అధికారి శృతి కృషి చేస్తున్నారు.

## ఓటరు ముసాయిదాపై రాజకీయ పార్టీలతో సమావేశం



నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి):

ఎంపీటీసీ,మరియు జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై,ఓటర్ జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ప్రభాకర్ చారీ తెలిపారు.గురువారం మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో ఓటర్ లిస్ట్ ముసాయిదా జాబితాపై,పోలింగ్ కేంద్రాలపై సమావేశం నిర్వహించామని ఎంపీటీసీ, మరియు జడ్పీటీసీ ఎన్నికల సంబందించిన ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించామని అలాగే గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి,అభ్యంతరాలు స్వీకరించమాని తెలిపారు.ఓటర్ ముసాయిదా జాబితాను మండల ప్రజా పరిషత్ కార్యాలయంతో పాటు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందన్నారు.ఏమైనా అభ్యంతరాలు ఉంటె తెలిపువచ్చని తెలిపారు మండలంలో మొత్తం 25,775 ఓటర్లు ఉన్నారని 50 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ సమావేశంలో మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

### ఫిబ్రవరి 14 ను 'కౌహగ్ డే' గా జరుపుకోవలి.

- ప్రేమికుల రోజు కు బదులుగా
- విభిన్నంగా జరుపుకోవాలి

-కేంద్ర ప్రభుత్వం..!

రామారెడ్డి ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)



ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం. ప్రేమను వ్యక్తపరిచేందుకు అనువైన రోజు అని ప్రేమికులు భావించే రోజు. అయితే ఈ వాలెంటైన్స్ డేను కాస్త విభిన్నంగా జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం కోరుతోంది. ఎలా జరుపుకోవాలంటే,ప్రేమికుల దినోత్సవ సందడి మొదలైంది. వన్ సైడ్ లవర్స్ ప్రపోజ్ చేసేందుకు రెడీ అవుతుండగా,ఇప్పటికే ప్రేమలో ఉన్న జంటలు తమ లవర్స్‌కు డిఫరెంట్ గిఫ్ట్ ఇచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. అయితే లవర్స్ డేను డిఫరెంట్‌గా జరుపుకోవాలని యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఏడబ్ల్యుబిఐ) విజ్ఞప్తి చేసింది. ఫిబ్రవరి 14న 'కౌ హగ్ డే' జరుపుకోవాలని దేశ ప్రజలను కోరింది. ఆవును కౌగిలించుకుని మూగజీవాల పట్ల ప్రేమను వ్యక్తం చేయడం వలన పాజిటివ్ ఎనర్జీ మానసిక ఆనందం కలుగుతాయని భారతీయ సనాతన ధర్మానికి గోవులు వెన్నుముకని గోమాతను కామదేవు గా పిలుస్తారు. అని సూచించింది.

# ఫార్మాసిటీని రద్దుచేసి హామీని నిలబెట్టుకోవాలి

- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాలు
- భూములు ఇవ్వమన్నా నోటీసులు పంపడం దారుణం
- భూ సేకరణ నోటీసుల్ని వెంటనే ఉపసంహరించుకోవాలి
- రైతుల హక్కుల సాధనకై పోరాటాలకు సన్నద్ధమవుతాం
- ఫార్మాసిటీ భూ బాదిత రైతుల సమస్యలపై ప్రెస్ మీట్



యాచారం, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):

రైతుల వద్ద నుంచి బలవంతంగా భూమిని లాక్కోవడం సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని వారి వద్ద నుంచి బలవంతంగా భూసేకరణ చేసేందుకు వీలులేదని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఫార్మాసీటి భూభాదిత రైతుల సమస్యలపై గురువారం మాల్ లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని హామీకి కట్టుబడి ఉండకపోగా అధికారంలోకి వచ్చాక ఫోర్త్ సిటీ పేరుతో నానా విధాలుగా రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కొంతమంది రైతులు భూములు ఇవ్వమని కోర్టులో కేసు వేశారని ఈ క్రమంలో మిగిలిపోయిన రైతులకు భూములు ఇవ్వాలని నోటీసులు జారీ చేస్తున్నారని నోటీసుల్ని ఉపసంహరించుకోవాల్సిందేనని అన్నారు. దాదాపు 2700 ఎకరాలు ఇవ్వమని రైతులు తేల్చి చెప్పారని అయినా ప్రభుత్వం పెడచెవిన పెట్టి నోటీసులు ఇవ్వడం దారుణమని. మండిపడ్డారు. ఈ విషయంలో రైతులెవ్వరిని ఒత్తిడి చెయ్యొద్దని రైతులపై ఒత్తిడి తీసుకొస్తే సిపిఎం పార్టీ పక్షాన బలమైన పోరాటాలకు సిద్ధపడేందుకై కార్యాచరణ రూపొందిస్తుందని అన్నారు. గ్రామాల్లో గ్రామ సభల ద్వారా రైతుల అభిప్రాయాలను సేకరించకుండా పోలీసుల నిర్బంధాల నడుమ భూ సేకరణకు యత్నిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం కోట్లు విలువ చేసే భూముల్ని రైతుల వద్ద నుంచి లాక్కుందని అదే తరహాను ఈ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని అన్నారు. నిషేధిత జాబితాలో నుంచి రైతుల పేర్లను తొలగించి వారికి రైతు బీమా, రైతు భరోసా, పంట రుణం, రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తే వారందరిని పోగేసి ఐక్యం చేస్తామని వారి అభిప్రాయాలకు, హక్కుల సాధనకు అనుగుణంగా పోరాటాలకు సన్నద్ధమవుతామని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, ఎండి అబ్బాస్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్,జిల్లా కార్యదర్శి పి యాదయ్య, మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, జగన్, జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య, పి జగన్, బుగ్గ రాములు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు, బ్రహ్మయ్య, జంగయ్య చందు, మండల కమిటీ సభ్యులు, పిరాటి వెంకటయ్య,ఎం జె వినోద్, జంగయ్య,జగన్, విప్లవ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మదన్ మోహన్ పర్యటన





-బాధిత కుటుంబాలకు ఓదార్పు

-పోడు భూముల సమస్యల పరిష్కారానికి కృషి

రాజంపేట ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పర్యటన బాధిత కుటుంబాలకు ఓదార్పు, పోడు భూముల సమస్యల పరిష్కారానికి కృషి ఎమ్మెల్యే ఎల్లారెడ్డి నియోజకవర్గం పరిధిలోని బస్వాన్నపల్లి, ఆర్గొండ, కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గుండారం, సిద్ధాపూర్, గ్రామాలు మరియు తండాల్లో పర్యటించిన ఎమ్మెల్యే మదన్ మోహన్, బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. పోడు భూముల సమస్యపై కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్రం మొత్తంలో పోడు భూముల సమస్యలను పరిష్కరించడానికి రెవిన్యూ మరియు ఫారెస్ట్ శాఖల మంత్రులు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఆర్వో ఎఫ్ఆర్ చట్టం కింద ఎల్ ఆర్ యు పి ప్రోగ్రాం ద్వారా పోడు భూములకు పట్టాలు ఇవ్వడం జరిగింది, కానీ ట్రైబల్స్ చాలా ఎక్కువగా ఉండడం వలన ఈ భూములను వాడుకోలేకపోతున్నారని ఆయన వివరించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అసెంబ్లీలో చర్చించిన తర్వాత, జిల్లా కలెక్టర్లకు ఆర్డర్ కాపీ పంపించి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. పోడు భూములకు రైతు భరోసా ఇవ్వడం కూడా ప్రారంభించారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల గురించి ఆయన మాట్లాడుతూ, కులగణన సర్వే పూర్తి కాలేదని, ఇంకా 3.1 శాతం మిగిలి ఉందని, పది పదిహేను రోజుల్లో పూర్తి అవుతుందని తెలిపారు. సర్వే పూర్తి అయిన తర్వాత బీసీ, ఎస్సీ మైనార్టీ రిజర్వేషన్లను సరిగా అమలు చేయడానికి క్యాబినెట్ మంత్రులు మరియు ఎమ్మెల్యేలు కలిసి నిర్ణయాలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బీసీలు మరియు ఎస్సీలకు ఎక్కువ శాతం సీట్లు కేటాయించి వారిని రాజకీయంగా ముందుకు తీసుకెళ్తానని ఆయన తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం గత 40 సంవత్సరాలుగా వెనుకబడిన ప్రాంతంగా ఉందని, ప్రజలకు సరైన రోడ్డు మార్గాలు మరియు బస్సు సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో ట్రైబల్స్ ఏరియా ఎక్కువగా ఉండడంతో, బస్సు డిపో సౌకర్యం లేకపోవడం వలన ప్రజలు రవాణా సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించడానికి రవాణా శాఖ మంత్రితో మూడుసార్లు కలిశానని, అసెంబ్లీలో కూడా ఈ విషయంలో ప్రస్తావించానని ఆయన తెలిపారు. బస్సు డిపో కోసం 5 ఎకరాలు కేటాయించిన తర్వాత కూడా అది క్యాన్సిల్ చేయడంతో, వచ్చే బడ్జెట్ సమావేశంలో బస్సు డిపో కోసం బడ్జెట్ కేటాయించేలా పోరాడుతానని ఆయన హామీ ఇచ్చారు. పర్యటనలో భాగంగా, ఆర్గొండ గ్రామంలోని ప్రైమరీ స్కూల్ సందర్శించిన ఆయన, పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు మరియు నీటి సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో మన ఊరు మనబడి క్రింద స్కూల్ బిల్డింగ్ పనులు మొదలై కాంట్రాక్టర్ బిల్లులు రాక బిల్డింగ్ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని ఆయన వివరించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి కాంట్రాక్టర్ ను పిలిచి పనులు పూర్తి చేయాలని మరియు బిల్లులు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం బోరు సదుపాయం మరియు మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పిస్తానని కూడా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్ రెడ్డి, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొత్త కోల్కుంద ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు..





మోమిన్పేట్ ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి )

బాల్య వివాహాలు చేయుటకు ప్రయత్నిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసుల సూచన .......... వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ లోని కొత్త కోల్కుంద గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థి, విద్యార్థినులకు గురువారం 13.02.2025 నాడు మోమిన్ పేట పోలీస్ సిబ్బంది సూచనలు ఇవ్వనైనది. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుండరీకము మాట్లాడుతూ..... నేటి ప్రస్తుతం కాలంలో అమ్మాయిలు ప్రతీ రంగంలో మహిళలు ప్రతిభ కనబరుస్తున్నారు. విద్యార్థులు శ్రద్ధతో కష్టపడి చదువులో ఉన్నత పదవులు పొందాలని సూచించినారు. సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల, ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ మీ తల్లిదండ్రులు గాని మీ అన్న, అక్కలు గాని సైబర్ నేరాల లో డబ్బులు కోల్పోయినచో ఎక్కడ ఉన్నా కూడా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ (1930 ) కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలపాలని సూచించినారు. మరియు ఆడవాళ్ళ ఫోటోలతో మరియు పోలీసు అధికారుల ఫోటోలతో వీడియో కాల్స్ వచ్చినచో వాటిని మాట్లాడవద్దు అని సూచించినారు. మరియు అపరిచిత వ్యక్తులకు ఆడవారు తమ వ్యక్తిగత ఫోన్ నెంబర్లు ఇవ్వవద్దని సూచించారు, ఆడపిల్లలు, విద్యార్థులు ఏ సమయంలోనైనా పోకిరీలు వేధించినచో డయల్ 100 కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినచో వెంటనే పోలీసు వారు స్పందిస్తారని తెలిపినారు. స్మార్ట్ ఫోన్లలో ఆన్లైన్ గేమ్ కానీ, లూడో గేమ్ కానీ, అనవసరమైన వాటిని చూసి, చదువుకునే అమూల్యమైన సమయాన్ని వృధా చేయవద్దని సూచించినారు. ఎవరు కూడా ఆత్మహత్యలకు పాల్పడవద్దు అని సూచించారు. బాల్య వివాహాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మీకు తెలిసినచో సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించినారు. ఆన్ లైను లోన్ ఇస్తామని, మీకు బహుమతులు వచ్చాయని వచ్చే ఫోన్ కాల్స్ వల్ల అప్రమత్తంగా ఉండాలని మీ తల్లిదండ్రులకు బంధువులకు మీరు తెలపాలని సూచించారు, స్మార్ట్ ఫోన్ల నుండి మీరు వీలైనంత దూరంగా ఉంచాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో మోమిన్పేట పోలీసు హెడ్ కానిస్టేబుల్ దత్తాత్రి, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, మహేందర్ పాల్గోన్నారు. మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు G. Ashok , ఉపాధ్యాయులు Syad Yakoob Srinivas, PET Veerendar, మహిళా ఉపాధ్యాయురాళ్లు Padmaja Chari, Praveena, Sreelatha, Ambika పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ



చిన్నకోదూర్ ,ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులను ఎదగాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ అన్నారు. మాజీ కెసిఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని మండల స్థాయి వాలీబాల్ క్రీడాకారులను గురువారం మండలంలోని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ఆరోగ్యం. అలవాట్లకు క్రీడా లు ఎంతో అవసరమన్నారు. నేటి సంకేతిక. సోషల్ మీడియాతో విద్యార్థులలో క్రీడక స్ఫూర్తి లేకుండా పోయిందన్నారు. క్రీడల ద్వారా స్నేహభావం ఏర్పడుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి ,మండల సమన్వయ కర్త పాల సాయిరాం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, నాయకులు పాపయ్య, ఉమేష్ చంద్ర, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జరాజు, సుధాకర్, వేణు, రమేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 17 నుండి 19 వరకు ఐసిఇఎక్స్ పిఓ ఫార్మా లైవ్ ఎక్స్పో

ఘట్కేసర్, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి) :

గ్లోబల్ ఫార్మాస్యూటికల్, హెల్త్కేర్, మెడ్టెక్ రంగాల కోసం ప్రీమియర్ ఈవెంట్ అయిన ఫార్మా లైవ్ ఎక్స్పో అండ్ సమ్మిట్-25 యొక్క 3వ ఎడిషన్ ఏప్రిల్ 17 నుండి 19 వరకు ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్లో జరుగుతుందని ఐసిఇఎక్స్ పిఓ కన్సల్ట్స్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమ్మిట్ ఇండియన్ డ్రగ్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్(ఐడిఎంఏ)తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఫెడరేషన్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ అండ్ అలైడ్ ప్రోడక్ట్స్ మర్చంట్ ఎక్స్పోర్ట్స్(ఎఫ్ పిఎంఈ), ఫెడరేషన్ ఆఫ్ ఫార్మా ఎంట్రప్రెన్యూర్స్ (ఎఫ్ఓపిఈ), ముఖ్య పరిశ్రమ భాగస్వాముల మద్దతుతో నిర్వహించ బడుతుందన్నారు. కనెక్టెడ్ హెల్త్ ఎకోసిస్టమ్ డివైసెస్, ఫార్మా, టెక్నాలజీ సమన్వయం అనే థీమ్తో ఫార్మా లైవ్ ఎక్స్పో-25, ఫార్మాస్యూటికల్ పరిశ్రమ, హెల్త్కేర్, మెడికల్ డివైసెస్, మెడ్టెక్, ఏఐ హెల్త్టెక్ ఇన్నోవేషన్ల నుండి నిపుణులు ప్రదర్శకులను సమీకరించి, ఈ కీలక రంగాలలో లక్ష్యిత చర్చలు అవగాహనలను ప్రోత్సహిస్తుందని, సహ కారాన్ని పెంపొందించి, ప్రతి రంగంలో పురోగతిని హైలైట్ చేస్తుందని ఐసి ఇఎక్స్ పిఓ కన్సల్ట్స్ ఎండి, సీఈఓ షరీఫ్ రెహుమన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా లైవ్ ఎక్స్పో భారతదేశం గ్లోబల్ ఫార్మాస్యూటికల్, హెల్త్కేర్ రంగాలలో నాయకత్వాన్ని ప్రతిబింబిస్తుందని, ఈ రంగాలపై దృష్టి సారించిన ఈ కార్యక్రమం దేశంలోని తయారీ ప్రతిభ, సాంకేతిక పురోగతి, సహకార భావనను ప్రదర్శిస్తుందన్నారు.

ICEXPO Consults Pvt Ltd

## అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డ్ వెరిఫికేషన్ చేపట్టాలి

-ఎంపీడీవో విజయలక్ష్మి



మోమిన్ పెట్ ఫిబ్రవరి 13( ప్రజా జ్యోతి )

గ్రామాలలో ఇంద్రమ్మ ఇల్లు రేషన్ కార్డు వెరిఫికేషన్ చేపట్టాలని పంచాయతీ కార్యదర్శిలకు ఎంపీడీవో విజయలక్ష్మి మనోహర్ చక్రవర్తి.సూచించారు గురువారం మోమిన్ పెట్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డు లపై ఎంపీడీవో విజయలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు ఇంద్రమ్మ ఇండ్లు రేషన్ కార్డ్ వెరిఫికేషన్ నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నీ కలసిన మోమిన్పేట్ మండల తాండ నాయకులు



మోమిన్ పెట్ ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి

ఈరోజు మోమిన్ పెట్ మండలంలోని తాండ నాయకులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి 286 జయంతి నిమిత్తంగా మోమిన్ పెట్ మండలంలో దాదాపు బంజారా సమాజం 8000 జనాభా కలిగి ఉన్నారు గత కొన్ని సంవత్సరాలనుండి సేవాలాల్ మహారాజ్ జయంతి మండల స్థాయిలో నిర్వహిస్తారు కానీ మండలంలో ఎటువంటి ఒక స్థలం అనేది నిర్వహించడానికి లేదు కావున ఈరోజు గడ్డం ప్రసాద్ కుమార్ గారిని కలిసి సేవాలాల్ మహారాజ్ జయంతి కు మండలంలో ఒక 5 గుంటల భూమి కేటాయించాలని కోరడం జరిగింది వెంటనే స్పందించిన స్పీకర్ కలెక్టర్ తో మరియు M R O తో మాట్లాడి స్థలం కేటాయించడం జరిగింది ఈ కార్యక్రమంలో గోర్ సేన మండల అధ్యక్షులు మెగావత్ మోహన్ నాయక్, ఎస్టి సేల్ అధ్యక్షులు రాజు నాయక్, మర్పల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి సుభాష్, మూడవత్ గిరి సింగ్ నాయక్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి, సురేందర్,పరశురామ్ నాయక్, మోతీలాల్ నాయక్, కాశీనాథ్ నాయక్,దాసు నాయక్, భాస్కర్ నాయక్, రామ్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు